
డిజిటల్ గవర్నెన్స్‌కు తెలంగాణ సర్కార్ శ్రీకారం..

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


నాలుగో రోజూ లాభాలే..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 19 జూన్, 2026 | సంపుటి : 05 / సంచిక : 136/ పేజీలు : 12 / వెల : రూ.5/-




## చంద్రబాబు అధ్యక్షతన
## ఎస్ఐపీబీ సమావేశం..

**పలు ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఆమోదం**

**అమరావతి:** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 18వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. ఇంధన, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పర్యాటక, పెట్టుబడులు-మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనలపై చర్చించి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దాదాపు 50కి పైగా ప్రాజెక్టులకు సంబంధించి ఎస్ఐపీబీ సమావేశంలో చర్చించినట్టు సమాచారం. సమావేశానికి

## ఏపీ మాజీ మంత్రి కారుమూరి కుమారుడు
## సునీల్ అరెస్ట్

**హైదరాబాద్:** ఏపీలో వైకాపా హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్‌లో ఆయన్ను అధికారులు అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. నగరంలోని కారుమూరి నివాసంలో






## పంట గిట్టుబాటు ధరలపై...
## సీఎం చంద్రబాబు అధ్యక్షతన
## ఉన్నత స్థాయి సమీక్ష

- పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష
- సీఎం. పొగాకు బోర్డు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- రొయ్యలు, చేపల రైతుల సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చలు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**అమరావతి :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

..2లో..

## పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా...
# ఆంధ్రప్రదేశ్..!!

పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు**

- రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి
- సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలి
- మెగా పీటీఎం నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని పూర్తి చేయడమే లక్ష్యం
- 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ
- అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం' పథకం.. మంత్రి లోకేశ్ ఆదేశం
- గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలి
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి..
- హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్



**అమరావతి :** పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈరోజు (గురువారం) విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మెగా పీటీఎం

..2వ పేజీలో

## కేబినెట్ భేటీలో రైతు భరోసా నిధుల విడుదలకు...
# ముహూర్తం ఫిక్స్..!!

జూన్ 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది.

- జూన్ 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలి
- రైతు భరోసా కింద రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం
- ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది
- కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ




**హైదరాబాదా :** జూన్ 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ఈ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనుంది. జూన్ 30వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో ఈ రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు (ఖరీఫ్, రబీ) విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. మరో వైపు 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను కేంద్రం జూన్ 20వ తేదీన విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దాంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ పథకాల్లో చేరేందుకు
# ప్రత్యేక స్టాళ్లు..!!

- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలను ప్రధాని మోదీ ప్రవేశపెట్టారు
- పోస్టల్‌శాఖ ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల నమోదు స్టాల్‌ను ప్రారంభించారు
- అతి తక్కువ ప్రీమియంతో జీవిత బీమా పథకాలను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు
- రూ.750 చెల్లిస్తే రూ.15లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉందన్నారు
- పోస్టల్ ద్వారా అత్యధిక వడ్డీ ఇచ్చే పలు పథకాలను మోదీ ప్రవేశ పెట్టి సమర్థంగా అమలు
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో చేరేందుకు అన్ని నగరాల్లో శిబిరాలు ఏర్పాటు
- వికసిత భారత్ లక్ష్య సాధన కోసం అందరూ భాగస్వాములు కావాలి
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**రాజమహేంద్రవరం:** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలను ప్రధాని మోదీ ప్రవేశపెట్టారని భాజపా ఏపీ అధ్యక్షులు మాధవ్ తెలిపారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పర్యటించిన ఆయన పోస్టల్‌శాఖ ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల నమోదు స్టాల్‌ను ప్రారంభించారు. చౌకగా, అతి తక్కువ ప్రీమియంతో జీవిత బీమా పథకాలను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారని తెలిపారు. కేవలం రూ.750 చెల్లిస్తే రూ.15లక్షల ప్రమాద బీమా సదుపాయం ఉందన్నారు. పోస్టల్ ద్వారా అత్యధిక వడ్డీ ఇచ్చే పలు పథకాలను మోదీ ప్రవేశ పెట్టి సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న పథకాల్లో చేరేందుకు అన్ని నగరాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వికసిత భారత్ లక్ష్య సాధన కోసం అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

శుక్రవారం 19 జూన్, 2026

# పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా ఆంధ్రప్రదేశ్..!!

**(మొదటిపేజీ తరువాయి)** నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ చేయాలన్నారు. ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసర నిబంధనలు తొలగించాలని సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను బోర్డులపై, పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం ప్రయోజనాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై ఆలోచన చేయాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని లోకేశ్ వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి, పోలవరం ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాజరు 95 శాతానికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాథ్స్, సైన్స్, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగును విస్మరించొద్దని ఉపాధ్యాయులకు మంత్రి సూచనలు చేశారు. బ్రిడ్జ్ కోర్సు మెటీరియల్ సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

## చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం..

**(మొదటిపేజీ తరువాయి)** మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, అనగాని



సత్యప్రసాద్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్ వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### పంట గిట్టుబాటు ధరలపై సీఎం చంద్రబాబు అధ్యక్షతన

## ఉన్నత స్థాయి సమీక్ష

**(మొదటిపేజీ తరువాయి)** నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో పొగాకు, మామిడి, ఆక్వా ధరలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పొగాకు మార్కెట్ పరిస్థితులపై, సంబంధిత రైతుల సమస్యలు, ధరల స్థిరీకరణపై చర్చించారు సీఎం. పొగాకు బోర్డు ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. మామిడి రైతుల సమస్యలు, మార్కెటింగ్ అవకాశాలపై సమీక్షించారు. మామిడి దిగుబడులు, ధరల పరిస్థితులపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు ఓ నివేదిక అందజేశారు. అదే విధంగా ఆక్వా రంగంలో ధరల హెచ్చుతగ్గులపైనా చర్చించారు సీఎం. రొయ్యలు, చేపల రైతుల సమస్యలపై ఈ సమీక్ష సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రొయ్యల ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతోనూ ఆయన భేటీ అయ్యారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాచరీల ప్రతినిధులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. వ్యవసాయం, ఉద్యానవన, మత్స్యశాఖల ఉన్నతాధికారులతో ఈ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

## ఏపీ మాజీ మంత్రి కారుమూరి కుమారుడు సునీల్ అరెస్ట్

**(మొదటిపేజీ తరువాయి)** ఇటీవల ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించి వివిధ పత్రాలను పరిశీలించారు. ఇదే కేసులో ఇప్పటికే కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా కారుమూరి సునీల్‌ను అధికారులు అరెస్ట్ చేశారు.

## డిప్యూటీ సీఎంగా లారెన్స్.. అభిమానులతో జాగ్రత్త!

ఒక్కోసారి అభిమానులు చేసే రచ్చ.. హీరోలను ఇరకాటంలో పెడుతుంటుంది. అభిమానుల అత్యుత్సాహం ఎలా కొంపముంచుతుందో చాలా ఉదాహరణలు ఉన్నాయి. ఇలాంటి తలనొప్పులు



తట్టుకోలేకే.. అప్పట్లో 'నన్నెవరూ అభిమానించకండి.. మీ అమ్మానాన్నలను అభిమానించండి' అంటూ కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి నుంచి తనకసలు అభిమానులే లేరనేలా ఆయన ప్రవర్తిస్తుంటారు. సరే, ఆ విషయం పక్కన పెడితే.. ఇప్పుడు నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాఘవ లారెన్స్‌ను ఓ అభిమాని వార్తల్లో నిలిచేలా చేసి, ఇరకాటంలో పెట్టేశాడు. నిజంగా ఆ అభిమాని ఏం చేశాడో తెలిస్తే అంతా షాకవుతారు. ఇటీవల రాఘవ లారెన్స్ పొలిటికల్ ఎంట్రీకి సంబంధించి ఎలా వార్తలు వైరల్ అవుతున్నాయో తెలియంది కాదు. ఆయనే స్వయంగా మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చేంత వరకు వెళ్లింది అంటే.. త్వరలోనే ఆయన ఎంట్రీ ఉంటుందని అంతా ఫిక్సయ్యారు. లారెన్స్ మీటింగ్ పెట్టి.. సమయం వచ్చినప్పుడు తప్పకుండా వస్తానని అలా చెప్పాడో లేదో.. ఓ అభిమాని.. ఏకంగా ఆయనని తమిళనాడుకు డిప్యూటీ సీఎంని చేసేశాడు. అవును, లారెన్స్ కుర్చీలో కూర్చుని ఉండగా, ఎదురు నేమ్ బోర్డు మీద 'రాఘవ లారెన్స్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ – తమిళనాడు' అని రాసి ఉన్న ఫొటోని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ ఫొటోని ఏఐలో చేసినప్పటికీ ఒరిజినలా! అనేలానే ఉండటం విశేషం.

సీఎం విజయ్ రాజీనామా చేసిన తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గం నుంచి లారెన్స్ పోటీ చేయబోతున్నట్లుగా తమిళనాట వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో.. ఈ ఫొటో అక్కడి రాజకీయాలను మరింత వేడెక్కించింది. ఇది లారెన్స్ అఫీషియల్ అకౌంట్ నుంచి పోస్ట్ అయినట్లుగా ఉండటంతో.. ఒక్కసారిగా ఈ పోస్ట్‌పై చర్చలు మొదలయ్యాయి. ఇదేంటి? అక్కడేం లేకుండానే లారెన్స్ ఇలా చేశాడంటూ విమర్శలు సైతం మొదలయ్యాయి. తీరా చూస్తే.. అది లారెన్స్ అకౌంట్ కాదని, ఆయన అభిమాని రన్ చేస్తున్న అకౌంట్ అని తెలిసే టైమ్‌కే జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది.

### ఇంధన ధరలు వెంటనే...

## తగ్గించలేం: కేంద్రం

అమెరికా– ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెర పడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు




ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ. 3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ. 12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

### AI ఉద్యోగాల బూమ్.. కోడింగ్ రాకపోయినా రూ.33 లక్షల

## ప్యాకేజీలు సాధ్యమే!

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రంగం ఇప్పుడు కేవలం కోడింగ్ తెలిసిన ఇంజనీర్లకే పరిమితం కాదు. స్కేలర్ తాజా నివేదిక ప్రకారం, AI ఉద్యోగాల్లో 50 శాతానికి పైగా నాన్-టెక్ రంగాలకు చెందినవే. AI నైపుణ్యాలు కలిగిన ఫ్రెషర్లు 147% వరకు, అనుభవజ్ఞులు 155% వరకు జీతాల పెరుగుదల పొందుతున్నారని నివేదిక వెల్లడించింది. మహిళలు, టైర్-2 నగరాల యువత కూడా ఈ రంగంలో వేగంగా ఎదుగుతున్నారు.**




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా ప్రపంచాన్ని మార్చేస్తోంది. ఇప్పటివరకు AIఅంటే కేవలం కోడింగ్ తెలిసిన ఇంజనీర్లకే సంబంధించిన రంగమని చాలామంది భావించేవారు. అయితే, తాజా పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. జూన్ 18, 2026న విడుదలైన స్కేలర్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం AI ఆధారిత ఉద్యోగాల్లో సగానికి పైగా పోస్టులు కోడింగ్ లేదా ఇంజనీరింగ్‌తో నేరుగా సంబంధం లేని రంగాల్లోనే ఉన్నాయి. దీంతో టెక్నికల్ బ్యాక్‌గ్రౌండ్ లేని వారికి కూడా AI రంగంలో అధిక వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. టెక్నాలజీ నేపథ్యం లేకున్నా AIలో అవకాశాలు... స్కేలర్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం AI నేర్చుకుంటున్న ప్రతి నలుగురిలో ఒకరు టెక్నాలజీయేతర విద్యా నేపథ్యం కలిగినవారే. అంటే కంప్యూటర్ సైన్స్ డిగ్రీ లేకపోయినాAI రంగంలో కెరీర్ నిర్మించుకోవచ్చు. ఫైనాన్స్ రంగంలో రిస్క్ అంచనాలు వేయడం, మార్కెటింగ్‌లో వినియోగదారులకు వ్యక్తిగత అనుభవాలు అందించడం, హెచ్‌ఆర్ విభాగంలో మెరుగైన నియామక నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక పనుల్లో AI కీలక పాత్ర పోషిస్తోంది. కన్సల్టింగ్ రంగంలో కూడాAI వినియోగం పెరగడంతో ఈ విభాగంలో నిపుణుల శాతం 3.1% నుంచి 5.65%కు పెరిగినట్లు నివేదిక వెల్లడించింది.

# సంపాదకీయం

## నాలుగో రోజూ లాభాలే..

### 250 పాయింట్లు ఆర్జించిన సెన్సెక్స్ ..

**ఉదయం నష్టాలలో కదలాడినప్పటికీ వరుసగా నాలుగో రోజు కూడా దేశీయ సూచీలు లాభాలతోనే ముగిశాయి. పశ్చిమాసియాలో తిరిగి శాంతి నెలకొనడం, హోర్ముజ్ నుంచి చమురు సరఫరా సజావుగా సాగడానికి మార్గం సుగమం కావడం మదుపర్ల నమ్మకాన్ని పెంచింది.**




ఉదయం నష్టాలలో కదలాడినప్పటికీ వరుసగా నాలుగో రోజు కూడా దేశీయ సూచీలు లాభాలతోనే ముగిశాయి. పశ్చిమాసియాలో తిరిగి శాంతి నెలకొనడం, హోర్ముజ్ నుంచి చమురు సరఫరా సజావుగా సాగడానికి మార్గం సుగమం కావడం మదుపర్ల నమ్మకాన్ని పెంచింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.23 డాలర్లకు తగ్గింది. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి (94.33) బలపడడం దేశీయ సూచీలకు సానుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగో రోజు కూడా లాభాలతో ముగిశాయి. గత సెషన్ ముగింపు (77,155)తో పోల్చుకుంటే గురువారం ఉదయం స్వల్ప నష్టాలతో మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు ఒడిదుడుకులు ఎదుర్కొంది. అయితే చివర్లో కొనుగోళ్లు జరగడంతో లాభాల్లోకి వచ్చింది. చివరకు 254 పాయింట్ల లాభంతో 77,409 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 82 పాయింట్ల లాభంతో 24,168 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో మ్యాక్స్ హెల్త్‌కేర్, నైకా, అదానీ పవర్, సీడీఎస్ఎల్, కేన్స్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు లాభాలను ఆర్జించాయి (ఒష్ణుతీవ ఘితీనెవ్ అవషం). ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, ఎన్‌బీసీసీ, పేటీఎం, వరుణ్ బేవరేజెస్ మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 378 పాయింట్ల లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 255 పాయింట్లు ఆర్జించింది.

## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

### వెల్లడించిన మంత్రి ఉత్తమ్

**వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు.**




**హైదరాబాద్ :** వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ (IRFC) నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ–జీ ఆర్ఏఎం జీ (VB-G RAM G)పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## కోనసీమ జిల్లాలో దారుణం..

### యజమానిని చంపిన కూలీలు

**ఐ.పోలవరం:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం కొత్తమురుముళ్లలో దారుణం చోటు చేసుకుంది. ఆక్వా రైతు దాట్ల రామకృష్ణరాజు (68)ను ఆయన చెరువు వద్ద పనిచేసే కూలీలు బండ రాయితో మోది హత్య చేశారు. అదే రాయిని అతని నడుముకు కట్టి చెరువులో పడేశారు. ఒడిశా ప్రాంతానికి చెందిన నలుగురు కూలీలు చెరువు వద్ద నివాసం ఉంటూ




కాపలా కాస్తున్నారు. చెరువు పనుల విషయంలో రైతుకు, కూలీలకు మధ్య ఘర్షణ జరిగింది. గంజాయి మత్తులో ఉన్న కూలీలు ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. కూలీలు అక్కడి నుంచి పారిపోతుండగా కాకినాడ సమీపంలో అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు.

# డిజిటల్ గవర్నెన్స్‌కు తెలంగాణ సర్కార్ శ్రీకారం..

### ట్యాబ్‌లతోనే మంత్రివర్గ సమావేశాలు!

**తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాలన వైపు మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ డిజిటల్ కేబినెట్ అమలుకు అధికారికంగా ఆమోదం లభించింది.**



తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాలన వైపు మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ డిజిటల్ కేబినెట్ అమలుకు అధికారికంగా ఆమోదం లభించింది. ఈ సందర్భంగా ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అన్ని శాఖల మంత్రులకు ప్రత్యేక ట్యాబ్‌లను అందజేశారు. ఇకపై కేబినెట్ సమావేశాలకు సంబంధించిన ఎజెండా, నోట్లు, నిర్ణయాలు, సంబంధిత పత్రాలు అన్నీ ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారానే మంత్రులకు అందుబాటులో ఉండనున్నాయి. డిజిటల్ కేబినెట్ వ్యవస్థ అమలు తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ విధానం ద్వారా పేపర్ వినియోగం పూర్తిగా తగ్గడంతో పాటు నిర్ణయాల ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరగడంతో పాటు సమాచారం భద్రత కూడా మెరుగుపడనుంది. పర్యావరణ పరిరక్షణ, పారదర్శకత, సాంకేతికత ఆధారిత పరిపాలన లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. పేపర్‌లెస్ గవర్నెన్స్‌లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర పరిపాలనలో ఆధునిక సాంకేతికత వినియోగానికి మరో మైలురాయిగా నిలవనుంది.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**: సీఐ జీవన్ బాబు పిలుపు**

**శ్రీశైలం(దేవస్థానం) జూన్ 18 సూర్య న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్కు దూరంగా ఉండాలని శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీవన్ బాబు పిలుపునిచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకు నేడు శ్రీశైలంలోని శివాజీ గ్రౌండ్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జీవన్ బాబు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసైతే యువత భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. చీణూా యాక్ట్ ప్రకారం మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలపై దృష్టి పెట్టి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు,డ్రగ్స్ విక్రయాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, శ్రీశైలం పోలీస్ సిబ్బంది, స్థానిక యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





### ఎస్ఐఆర్ సర్వే పట్ల...

# ప్రజలకు అవగాహన

**హోళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో 61వ బూత్ నందు ఎస్.ఐ.ఆర్ ఇంటింటి సర్వేలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, బూత్ కన్వీనర్ ఈరన్నలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్ లోనూ బిఎల్ఓ,బిఎల్ఎ లతో కలిసి వైకాపా సానుభూతిపరుల ఓట్లను టిడిపి నాయకులు తొలగించకుండా, ఇంటింటి సర్వే లో పకడ్బందీగా నిర్వహించి ఓటరు లిస్టులో ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చూడాలన్నారు. అలాగే కచ్చితంగా సర్వే చేపట్టి మృతి చెందిన వారు మరియు పక్కాగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు తెలుసుకొని వారి ఓట్లను సైతం పక్కా ప్రణాళికలతో నిజ నిజాలు తెలుసుకోని వాస్తవాలతో ఓటు హక్కు వారికి కలిగేలా చూడాలన్నారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాలను నమ్మకుండా ఎస్ ఐ ఆర్ టి టి సర్వేలో వైకాపా బూత్ కన్వీనర్ లో క్లస్టర్ ఏజెంట్లు తూచా తప్పకుండా పాల్గొని ఓటరు నమోదులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు. మార్లమడికి గ్రామంలో మండలంలోని మార్లమడికి గ్రామంలో సైతం భూతి ఇంచార్జి రమేష్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే నందు ఎస్ ఐ ఆర్ పై ఉన్న అపోహలను సైతం ఆయన ప్రజలకు వివరిస్తూ సర్వేనందు బూత్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు పక్కాగా ప్రణాళికలతో పరిచేయాలని సూచించారు.






# పేస్‌మేకర్ శస్త్రచికిత్స విజయవంతం..

**చిన్నారిని పరామర్శించిన ఎస్‌డీఆర్ యాజమాన్యం..**

**నంద్యాల జూన్ 18 సూర్య న్యూస్ :** నంద్యాల కేంద్రంలో అగ్నిమాపక కాంట్రాక్టు ప్రాతిపదికన హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర కుమారుడు ఉమేష్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతు పేస్‌మేకర్ శస్త్రచికిత్స ద్వారా ఆపరేషన్ విజయవంతం అయింది. బాలుడి వైద్యానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ అధ్యక్షుడు సద్దల చంద్రశేఖర్ రెడ్డి చొరవతో, ఎస్‌డీఆర్ స్కూల్, ఎస్‌డీఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యాజమాన్యాల సహకారంతో ఈ చికిత్స అందించడం జరిగింది. బాలుడి చికిత్స అనంతరం చిన్నారి ఉమేష్ ఎస్‌డీఆర్ స్కూల్ ,ఎస్‌డీఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజ్ విద్యాసంస్థల చైర్మన్ శనివారపు కొండారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆపరేషన్ విజయవంతం కావడం, బాలుడు ఆరోగ్యంగా ఉండడం చూసి కొండారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఉమేష్ సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎస్ డియర్ ఆకాంక్ష విద్యాసంస్థలు ప్రజా సేవలో ఎప్పుడు ముందు ఉంటుందని కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి బాలుడి ప్రాణాలు కాపాడిన ఎస్‌డీఆర్ యాజమాన్యానికి, హెల్పింగ్ హ్యాండ్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు.



# జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

**విజయవంతానికి సమన్వయ కమిటీ సమావేశం**

**తాళ్లపూడి జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలో జూన్ 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి మండల స్థాయి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఎస్. వేణుగోపాల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుపై విస్తృతంగా చర్చించారు. మండల పరిధిలో ఐదేళ్లలోపు 4,985 మంది చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ హరికా గుప్తా, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్వర్ణలత, తాళ్లపూడి పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ వి. ఆశాబేగం, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# చదువుకు వెళ్తూ ప్రమాదంతో చెలగాటం..!

**ఆటోల్లో కిక్కిరిసిన విద్యార్థుల ప్రయాణం..భద్రత గాలికొదిలి నిబంధనలకు తూట్లు..?...చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..?**

**దేవనకొండ(రూరల్) జూన్ 18 సూర్య న్యూస్:** విద్యార్థుల భద్రతను పణంగా పెట్టి ఆటోలో అధిక సంఖ్యలో విద్యార్థులను తరలిస్తున్న ఘటనలు మండల కేంద్రంలో ఆందోళన కలిగిస్తున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారిపై సామర్థ్యానికి మించి విద్యార్థులతో ప్రయాణిస్తున్న ఓ ఆటో సూర్య న్యూస్ కెమెరాకు చిక్కింది. ఆటోలో కూర్చునేందుకు కూడా స్థలం లేకపోవడంతో కొందరు విద్యార్థులు వెనుక భాగంలో వేలాడుతూ మరికొందరు ఇరుకుగా కూర్చుని ప్రయాణించడం కనిపించింది. ఈ ప్రమాదకర దృశ్యం సూర్య న్యూస్ ప్రతినిధి కెమెరాలో నమోదైంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి సాగుతున్న ఈ తరహా ప్రయాణాలు ఎప్పుడు ఏ ప్రమాదానికి దారితీస్తాయోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే, ముగిసే సమయాల్లో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల రవాణాకు వినియోగించే ఆటోలు, ఇతర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మోటారు వాహన చట్టం ప్రకారం వాహనాలు నిర్దేశిత సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు. అయినప్పటికీ కొందరు వాహనదారులు అధిక ఆదాయం కోసం విద్యార్థుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రవాణా శాఖ, పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. "ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలే మేలు" అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భద్రత విషయంలో తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, వాహన యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



### ప్రశాంతతకు మారుపేరు అయినా కర్నూలు నగరంలో

# వైసీపీ అరాచకాలు..!

**కర్నూలు జూన్ 18సూర్య న్యూస్ :** వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్త తైజుం బాషా ను వారి గృహం నందు మరియు వ్యక్తిగత కారణాలతో వైసిపి కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ నవీన్ ను జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచ రవి కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మన్సూర్ అలి ఖాన్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి వి.రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరమార్శించడం జరిగింది. ఈ సంధర్బంగా మాట్లాడుతూ నగరము శాంతికి సామరస్యానికి మారుపేరని అలాంటి ప్రశాంతమైన కర్నూల్ నగరంలో గడిచిన కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు తమ రాజకీయ పబ్బం గడుపుకునే నిమిత్తము అరాచకాలు సృష్టిస్తున్నారని కర్నూల్ నగర ప్రజలు వైసీపీ వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిన్న జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ పత్రికల వారితో మాట్లాడుతూ రాజకీయాలలో హత్యలకు తావు లేదని అయితే గొడ్డలి పార్టీ నేతలు అరాచకాలు హత్యలు హత్యాచారాలు కొనసాగించడమే పనిగా పెట్టుకున్నారని ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలకు స్వస్తి పలికి నగరంలో ప్రశాంతతకు దోహదపడాలని వైసీపీ వారికి విజ్ఞప్తి చేశారూ హత్య రాజకీయాల చేయడం వైసిపి వారికి కొత్తేమి కాదని వారి అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే హత్య రాజకీయాలతో మొదలైంది. జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం కింద పని చేసే వారికి మంచి అలవాట్లు వస్తాయనుకోవడము పొరపాటేనని అందుకే కర్నూలు నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.






### 19న శ్రీకాళహస్తి నియోజక వర్గ స్థాయి NDA

# కూటమి విజయోత్సవ సభ

**శ్రీకాళహస్తి జూన్ 18 సూర్య న్యూస్:** నియోజకవర్గ స్థాయిలో చీణూా కూటమి విజయోత్సవ సభను నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో కూటమి సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఈ కృతజ్ఞత, విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ , జనసేన , మరియు భారతీయ జనతా పార్టీ స్థానిక ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సభలో పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలపడం, 2సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి,భవిష్యత్తు కార్యాచరణ మరియు నియోజకవర్గ అభివృద్ధిపై దిశా నిర్దేశం చేయడం. సభకు హాజరయ్యే కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు, పార్కింగ్ మరియు కనీస వసతులపై స్థానిక కూటమి నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సభను ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఉదయం 9:00 నిర్వహించినట్లు స్థానిక ఎమ్మెల్యే తెలిపారు.



### ఎస్.ఐ.ఆర్ పేరుతో ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా


# అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఓటును కాపాడుకోవాలని పిలుపు**

**ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**ఆలూరు/ఆస్పరి జూన్ 18 సూర్య న్యూస్:** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఓటరు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆస్పరి మండలంలోని శంకరబండ, చిరుమందొడ్డి, హలిగెరి, చిగిలి, బినిగేరి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) పేరుతో ఇంటింటికీ వెళ్లే కార్యక్రమంలో ఓటర్ల వ్యక్తిగత వివరాల సేకరణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్లకు సంబంధించిన సమాచారం సేకరణ విషయంలో పారదర్శకత ఉండాలని, ప్రజల గోప్యతకు భంగం కలగకూడదని అన్నారు. కొంతమంది బూత్ స్థాయి ఏజెంట్లు ఓటర్ల రాజకీయ అభిప్రాయాలు, వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారనే ఆరోపణలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధమైన చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. “ప్రతి ఓటు విలువైనది. అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో పర్యవేక్షణ చేయాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి” అని ఎమ్మెల్యే తెలిపారు. అధికార దుర్వినియోగం జరగకుండా ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలని, ఓటర్ల హక్కులను కాపాడేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కన్వీనర్, కో కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ ఏజెంట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బుసినే విరుపాక్షి అభిమానులు పాల్గొన్నారు.







# సేవే లక్ష్యం...పార్టీ అభివృద్ధే ధ్యేయం

**అన్న అని పిలిస్తే చాలు...అండగా నిలిచే నాయకుడు ...కార్యకర్తలే బలం..వారి కోసమే నా ప్రయాణం**

**ప్రజాసేవలో ముందుండే నాయకుడు...టీడీపీకి విధేయ సైనికుడు భాస్కర్ల చంద్రశేఖర్**

**ఎమ్మిగనూరు జూన్ 18 సూర్య న్యూస్:** రాజకీయాల్లో పదవులు ఎంతోమందికి వస్తుంటాయి. కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకునే నాయకులు మాత్రం అరుదుగా ఉంటారు. అలాంటి నాయకుల్లో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల చంద్రశేఖర్ (అప్నా బజార్ శేఖర్) ఒకరు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా “అన్న” అని పిలిస్తే వెంటనే స్పందించి సహాయం చేసే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ కార్యకర్తలే తన బలం అని భావించే భాస్కర్ల చంద్రశేఖర్, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ అండగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం చూపేందుకు ముందుంటారు. అందుకే పార్టీ శ్రేణుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ఆ అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేయడం కార్యకర్తల బాధ్యత అని ఆయన చెబుతున్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల మధ్య ఉండాలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిస్తున్నారు. గ్రామ స్థాయిలో కూటమి నాయకులందరూ



సమన్వయంతో పనిచేస్తే వంద శాతం విజయాలు సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, కార్యకర్తలకు అండగా నిలవడమే తన బాధ్యతగా భావిస్తున్న భాస్కర్ల చంద్రశేఖర్ సేవా దృక్పథం ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టింది. అందుకే ఎమ్మిగనూరు ప్రాంతంలో “అన్నా అంటే భాస్కర్ల చంద్రశేఖర్”



అనే పేరు కార్యకర్తల నోట నిత్యం వినిపిస్తూనే ఉంది.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం 19 జూన్, 2026

## పల్నాడులో ఊపందుకున్న ప్రకృతి సేద్యం సేంద్రియమే

# రైతు భవిష్యత్తు...లంకా దినకర్

**బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సేంద్రియ రైతుల సమావేశం**

**నరసరావుపేట జూన్ 18సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రకృతి వ్యవసాయం వేగంగా విస్తరిస్తోందనిరసాయన రహిత సేంద్రియ సాగే రైతు బతుకుకు బంగారు బాట అని రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. గురువారం నరసరావుపేటలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సేంద్రియ వ్యవసాయదారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పలువురు రైతులతో నేరుగా ముచ్చటించారు. రైతులు పండించిన సేంద్రియ వరి, పప్పు ధాన్యాలు, కూరగాయలు,పండ్లను దినకర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం సాగు విధానం, పెట్టుబడి ఖర్చు,దిగుబడి, మార్కెటింగ్‌లో ఎదురవుతున్న సమస్యలపై రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూపల్నాడులో ప్రకృతి సేద్యం ఊపందుకోవడం శుభపరిణామం రైతు కష్టానికి రసాయనాల బూజు పట్టకుండా, భూమి సారాన్ని కాపాడడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం. సేంద్రియం అంటే ఖర్చు తక్కువ ఆరోగ్యం ఎక్కువ. పురుగు మందులు మాని ప్రకృతి వైపు మళ్లితే రైతు బతుకుతాడు, తినేవాడు ఆరోగ్యంగా ఉంటాడు. ఇది మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వరం అని అన్నారు.నేటి యువత ఫాస్ట్‌ఫుడ్ సంస్కృతి వదిలి ప్రకృతి పంటలపై మక్కువ పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.బర్గర్ పిజ్జా కాదు రైతు పండించిన సేంద్రియ బియ్యానికి, కూరగాయల కు గిరాకీ పెరిగితేనే రైతు రాజు అవుతాడు. సేంద్రియ వ్యవసాయం రాబోయే రోజుల్లో లక్షల ఎకరాలకు విస్తరించేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలి అని ఆయన సూచించారు.డబల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి కనిగిరి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని,ఇదే డబల్ ఇంజన్ సర్కార్ దమ్ము అని దినకర్ వ్యాఖ్యానించారు.12 ఏళ్లుగా దేశాన్ని నెంబర్ వన్ దిశగా నడిపిస్తున్న మోడీ పాలన,రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ రైతుకు అండగా నిలుస్తున్నాయి.అని ప్రకృతి వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అమోఘం. పల్నాడులో గతంతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం గణనీయంగా మెరుగుపడింది అని తెలిపారు.రసాయనం వద్దు సేంద్రియమే ముద్దు అనే నినాదంతో ప్రతి రైతు ముందుకు సాగాలని, ప్రకృతి ఉత్పత్తుల వినియోగాన్ని ప్రజలు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరి శశికుమార్, ఆదినారాయణ, పలువురు సేంద్రియ సాగుదారులు, వంశీ, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిలో ఒంటరి ముస్లిం మహిళ మృతి

**మానవత్వం చాటుకున్న ముస్లిం సోదరులు**

**పులివెందుల జూన్ 18సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ బజార్ నందు ఒక ముస్లిం మహిళ ఇంటిలో చనిపోయి సంఘటన గురువారం వెలుగులోకి రావడం జరిగింది. వివరాలకు వెళితే షేక్ శిలార్బి అనే మహిళ ఇంటిలో ఒంటరిగానే గత కొన్ని సంవత్సరాలు ఉండడం జరుగుతుంది. ఆమె ఉన్నటు వంటి నివాసము నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల ఉన్న ఇంటి వారు ఇంటి యజమాని చంద్రశేఖర్ గుప్త కి విషయం తెలుపగా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్లి ఎస్సై మధుసూదన్ రెడ్డికి విషయం తెలియజేస్తూ ఫిర్యాదు చేశారు. వెంటనే చనిపోయిన మహిళ ఇంటి వద్దకు తన సిబ్బందిని పంపించి చనిపోయిన మహిళ పూర్తి వివరాలు సేకరించమన్నారు.అదేవిధంగా చనిపోయిన మహిళ బంధుమిత్రులకు జమైత్తుల అన్సర్ కమిటీ సభ్యులు మత పెద్దలకు తెలుపగా, వెంటనే ఇంటి వద్దకు వచ్చి పోలీసుల సహకారంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా చనిపోయిన మహిళ బాత్రూం వద్ద కింద పడి చనిపోవడం జరిగిందని నిర్ధారించారు. మహిళ శవాన్ని ముస్లిం సోదరులు మానవత్వాన్ని చాటుకుంటూ దుర్వాసన వెదజల్లుతున్నప్పటికీ ఇది అల్లా సేవ కార్యక్రమం, అనే భావంతో ముందుకు వెళ్లి ఆమె బయటికి తీసుకొచ్చి ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. మహిళ చనిపోయిన విషయాలపై పోలీసుల సమాచారం మేరకు ఎటువంటి అనుమానం లేదని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోజమైత్తుల అన్సర్ కమిటీ సభ్యులు పందు భాయ్, భాషా భాయ్, హాఫీజ్, హి దైతుల్లా, హాఫీజ్, నజీర్ సబ్, కరీముల్లా సాబ్ తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాలలో దోమల నివారణకు

# ఆల్ఫా సైపర్‌మెత్రిన్ స్ప్రేయింగ్

**సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**

**తొండూరు జూన్ 18సూర్య న్యూస్ :** మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అరిపుల్లా ఆదేశాల మేరకు.. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో తొండూరులోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహము. బి.సి. బాలుర వసతి గృహాలలో 'ఆల్ఫా సైపర్‌మెత్రిన్' మందుతో దోమల నివారణ కు స్ప్రేయింగ్ నిర్వహించారు. వసతి గృహాల్లోని గదులు, వరండాలు, మరుగుదొడ్లు, వంటశాల పరిసరాలతో పాటు దోమలు ఎక్కువగా ఆశ్రయించే ప్రదేశాలలో ఈ స్ప్రేయింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆల్ఫా సైపర్‌మెత్రిన్ మందు ప్రభావం 8 నుండి 10 వారాల వరకు ఉంటుందని స్ప్రేయింగ్ చేసిన గోడలను తుడవడం గానీ వాటిపై సున్నం వేయడం గానీ చేయకూడదని వసతి గృహ సిబ్బందికి సూచించారు.అలాగే పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీటి నిల్వ పాత్రలను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని కోరారు. ఉపయోగం లేని డబ్బాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలను తొలగించాలని, రాత్రి వేళల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరి, ఆశా కార్యకర్త కుమారి మరియు వసతి గృహము ఏఎన్ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూములతో పాటు స్థలాలకూ బహిరంగ వేలం నిర్వహించాలి

**పారదర్శకతతోనే దేవాలయ ఆదాయం పెరుగుతుందని భక్తుల అభిప్రాయం...అన్ని లీజులు, అద్దె ఒప్పందాలపై సమగ్ర సమీక్షకు డిమాండ్**

**దేవాలయ ఆస్తుల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి**

**పామిడి జూన్ 18 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కరిభసప్ప స్వామి దేవాలయానికి చెందిన భూములు, స్థలాలు, భవనాల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయానికి వివిధ ప్రాంతాల్లో వేలాది ఎకరాల భూములు, విలువైన స్థలాలు ఉన్నప్పటికీ వాటి లీజులు, అద్దె ఒప్పందాల అమలులో నిబంధనలు పూర్తిగా పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దేవాలయ ఆస్తులను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి బహిరంగ వేలం ద్వారా కేటాయించాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ, గతంలో కొంతమంది అధికారులు వాటిని సక్రమంగా అమలు చేయలేదని భక్తులు విమర్శిస్తున్నారు. అయితే ప్రస్తుతం దేవాలయ అధికారుల కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామ సర్వే నంబర్--110లో ఉన్న 16 ఎకరాల 44 సెంట్ల భూమిని ఈ నెల 30న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించడం స్వాగతార్హమని వారు పేర్కొన్నారు. అదే సమయంలో పామిడి పట్టణంలో దేవాలయానికి చెందిన కొన్ని స్థలాలు చాలా కాలంగా కొద్దిమంది వ్యక్తుల ఆధీనంలోనే కొనసాగుతున్నాయని, మార్కెట్ విలువకు తక్కువ అద్దె చెల్లిస్తూ వినియోగిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూములతో పాటు పట్టణ ప్రాంతాల్లోని స్థలాలు, షాపులు, ఇతర ఆస్తులను కూడా బహిరంగ వేలం ద్వారా కేటాయిస్తే దేవాలయానికి అధిక ఆదాయం లభిస్తుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. దేవాలయ ఆస్తులపై సమగ్ర పరిశీలన చేపట్టి, ప్రస్తుతం అమలులో ఉన్న అన్ని లీజులు, అద్దె ఒప్పందాలను పునః సమీక్షించాలని వారు కోరుతున్నారు. పారదర్శక విధానంలో వేలాలు నిర్వహించడం ద్వారా దేవాలయ ఆదాయం పెరగడంతో పాటు ఆస్తుల వినియోగంలో సమాన అవకాశాలు కల్పించబడతాయని భక్తులు పేర్కొన్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.




## ఎన్టీఆర్ కాలనీలో విద్యార్థులకు...

# పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ

**విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి అభినందనీయం**

**కుప్పం (టౌన్) జూన్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వార్డు ఇంచార్జ్ రవి, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి సుబ్రమణి మరియు వార్డు అధ్యక్షుడు ఇర్ఫాన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా యూనిఫాంలు, పుస్తకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వారు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం వంటి అంశాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని నాయకులు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కార్తికేయన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రతిభకు ప్రోత్సాహం..

**విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు-నగదు బహుమతులు**

**మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**విద్యే జీవితాన్ని మార్చే శక్తి అని సూచన**

**మలకపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో ఘనంగా కార్యక్రమం**

**తాళ్లపూడి జూన్ 18 సూర్య న్యూస్:** మండల పరిధిలో లోని మలకపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదాన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులైన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ మద్దిపాటి సూర్య ప్రభాకరరావు మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూవిద్యార్థులు విద్యను జీవితంలో అత్యంత విలువైన ఆస్తిగా భావించి కష్టపడి చదవాలని సూచించారు. లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు చేపడుతోందన్నారు.కార్యక్రమంలో మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామారావు,మద్దుకూరి సోమసుందరం, ఇమ్మణ్ణి రాధాకృష్ణ,మద్దుకూరి జానకిరామయ్య,చెరుకూరి వెంకట్రావు,గెద్దం జగన్, పోకనాటి ముత్యాలరావు,కాకర్ల సత్యేంద్ర, నామన బూరయ్య,అన్నమరెడ్డి రమణ, కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వంతో మరో అడుగు...!

**జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా మహాప్రస్థానం పునః ప్రారంభం**

**పెదన జూన్ 18 సూర్య న్యూస్:** సహజంగా ఎదుట వ్యక్తికి దానం చేస్తాం.లేదా ఆర్థిక అవసరాలను బట్టి తన వంతుగా కృషి చేస్తాం.కానీ దీర్ఘకాలికంగా గ్రామస్తులు రుద్రభూమిలో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన పి ఫోర్ పథకం ఆసరాగా నిలిచింది. తన తండ్రి ఆశయాన్ని కొడుకుగా బాధ్యతను తీర్చే భాగ్యం కలిగిందని భావించిన ఆయన మానవత్వంతో మరో అడుగు ముందుకు వేశారు. ఆయన సంకల్పానికి అటు అధికారులు ఇటు గ్రామస్తులతో పాటు నాయకులు వెన్నుదన్నుగా ఉండటంతో అతి తక్కువ సమయంలోనే తండ్రి ఆశయాన్ని నెరవేర్చారు. ఈ ప్రత్యేక కథనంపై సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండల పరిధిలో ముక్కొల్లు గ్రామం ఉంది. మండలంలోని మేజర్ పంచాయతీల్లో ఒకటైన ఈ గ్రామం తరతరాలుగా స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేదు. ఇదే గ్రామానికి చెందిన సమ్మెట శ్రీహరి జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పారిశ్రామిక రంగంలో స్థిరపడ్డారు. అయితే ఆయన స్వగ్రామమైన ముక్కొల్లు గ్రామానికి తనకున్నంతలోనే నలుగురికి ఉపయోగపడే ఏదో ఒక అభివృద్ధి చేయాలని ఆయన తండ్రి సమ్మెట వీర రాఘవులు కోరేవారన్నారు. అయితే ఇటీవల కాలంలో వీర రాఘవులు మృతి చెందడంతో ఆయన కోరిక మేరకు తరతరాలుగా ఎంతో నిరీక్షణలో ఉన్న రుద్రభూమిలో మహాప్రస్థానాన్ని నిర్మించేందుకు పూనుకున్నారు.దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిఫోర్ పథకాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చింది. విషయం తెలుసుకున్న శ్రీహరి ముందుగా గ్రామస్తులను కుల పెద్దలతో మహాప్రస్థానం అభివృద్ధి పై చర్చించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి స్మశాన వాటిక పునర్నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. సంబంధిత అధికారులు ఈ అభివృద్ధిని పి ఫోర్ పథకంలో అమలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిర్మాణ పనులను వేగవంతంగా చేశారు. స్మశాన వాటికకు నాలుగు వైపులా ప్రహరీ గోడ, తూర్పు వైపు రెండు రహదారుల్లో గేట్లను అమర్చారు. అంతేకాకుండా మహా ప్రస్థానం అలాగే విశ్రాంతి గదులు నిర్మించారు. ప్రాంగణంలోని శివుని ప్రతిమను అచ్చులతోటి నిర్మించి రంగుల దిద్దడం, చుట్టూ పచ్చని మొక్కలు, రుద్ర భూమిలోనే ప్రత్యేక గదిని నిర్మించి దానిలో మార్చురీ బాక్సులను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్నానాలు ఏర్పాటు విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించారు. ఈ మహా ప్రస్థానం ఈనెల 20వ తేదీ శనివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఈ మహాప్రస్థానం కార్యక్రమాన్ని పునః ప్రారంభించనున్నారు. ఇప్పటికే తుదిమెరుగులు దిద్ది చివరి దశకు చేరాయి. గ్రామం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమ్మెట నాగయ్య కుమారుడు వీర రాఘవయ్య జ్ఞాపకార్థంగా శ్రీహరి నిర్మించడంతో గ్రామస్తులు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు.





**స్వగ్రామంలో నలుగురికి ఉపయోగపడేది ఏదైనా చేయాలి- రుద్రభూమి పునర్నిర్మాణ ప్రదాత సమ్మెట శ్రీహరి**

మా నాన్న ఎప్పుడు స్వగ్రామైన ముక్కొల్లు గ్రామానికి నలుగురికి ఉపయోగపడే పని చేయాలంటూ ప్రోత్సహించేవారు. దీర్ఘకాలికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు చిరకాలం గుర్తు ఉండిపోయే ఈ మహాప్రస్థానాన్ని నిర్మించాలని మా నాన్న వీర రాఘవయ్య కోరిక. ఆయన ఆశయం మేరకు మా తాత నాగయ్య, రాఘవయ్యల నామకర్ధంగా వీటిని నిర్మించడం జరిగింది. ఇందుకు సహకరించిన గ్రామస్తులకు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. శనివారం జరగబోయే మహా ప్రస్థానం పునః ప్రారంభానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాను.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# చేపల మార్కెట్‌లో కుళ్ళిన చేపలు, రొయ్యలు

### రెండు దుకాణాలు సీజ్..హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్

**తిరుపతి జూన్ 18సూర్య న్యూస్ :** నగరంలోని చేపల మార్కెట్లో కుళ్ళి దుర్వాసనతో కూడిన చేపలు, రొయ్యలు ఉన్న







రెండు దుకాణాలను సీజ్ చేశామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలతో, కమిషనర్ ఆదేశాల మేరకు లీలా మహల్ వద్ద గల చేపల మార్కెట్ లో వెటర్నరీ ఆఫీసర్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. తిరుపతి నగరంలోని లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ లో 22 షాపులు ఉన్నాయి. ఇక్కడ కుళ్ళిన చేపలు విక్రాయిస్తున్నట్లు పిర్యాదులు వచ్చాయని తెలిపారు. చేపలు, రొయ్యలను ఫ్రీజర్లలో ఉంచి విక్రాయిస్తున్నారని తెలపడంతో తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9, షాప్ నెంబర్ 10 షాపులలో చెడిపోయినటువంటి నిల్వ ఉంచిన చేపలను, రొయ్యలను గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ కి మూతలు లేకుండా సరియైన పద్ధతిలో నిలువ చేయకపోవడం వలన అందులోని చేపలన్ని పురుగులు పట్టి దుర్వాసన్ వస్తోందని తెలిపారు. ఆ రెండు షాపులలో నిల్వ ఉన్నటువంటి చేపలను తీయించి వాటిపై క్రిమిసంహారకాలను చల్లించి, మున్సిపల్ వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 492 నుంచి 498 వరకు 521 సెక్షన్ 541 నుంచి 546 వరకు మరియు 622సెక్షన్ లను అనుసరించి తనిఖీలు నిర్వహించి అందులో ప్రజారోగ్యమునకు హాని కలిగించే విధంగా ఉన్నటువంటి చేపలను స్వాధీనం చేసుకొని సదరు 9,10 షాపులకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశామని తెలిపారు. మిగిలిన 20 షాపులకు పరిస్థితులను వివరించి ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇప్పుడు వాళ్లు ఉంచుకున్న పరిస్థితులను పరిసరాలను మరింత మెరుగ్గా ఉంచి ప్రజల వినియోగమునకు నాణ్యమైన చేపలను ఎప్పటికప్పుడు తెచ్చుకొని విక్రయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన చేపలు, తదితరాలను తీసుకువచ్చి ప్రజల వినియోగం వ్యాపారం చేసుకోవాలని, అలా లేనిచో ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి పై తెలిపిన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికీలకు సంఘ నాయకులు, దుకాణదారులు సహకరించారని తెలిపారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

---

### బోడె రామచంద్ర యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా

# ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజల నుంచి విశేష స్పందన.. ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**

**రెడ్డిగూడెం జూన్ 18 సూర్య న్యూస్:** భారత్ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మం డలం మద్దులపర్వ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ ముప్పసాని భూలక్ష్మి కేక్ కట్ చేసి బోడె రామచంద్ర యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. హెల్త్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను పొందారు. శిబిరంలో డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు, కీళ్లు మరియు ఎముకల సంబంధిత వ్యాధులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఈసీజీ (ECG), 2డీ ఎకో (2D Echo), గ్యాస్ట్రిక్ సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు నిర్వహిస్తున్న ఈ తరహా శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలుసు గంగాధర్, దాసరి గురవయ్య, గోరుపత్తి శ్రీనివాసరావు, కొలుసు శ్రీనివాసరావు, కొనత వెంకటేశ్వరరావు, గురుపర్తి నాగబాబు, కట్ట గోపి, కాసర్ల మధు, కలసాని గోపి, నమిత శివ నాగుల్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



### రాజీమార్గమే రాజమార్గము జూలై 11న

# జాతీయ లోక్ అదాలత్

**చింతలపూడి జూన్ 18 సూర్య న్యూస్ :** స్థానిక చింతలపూడి రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జూలై 11,న చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో రెండవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహి స్తు న్నట్లు చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి ఏబీ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. క్రిమినల్, సివిల్, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, బిఎస్ఎన్ఎల్ రికవరీ, కుటుంబ తగాదాలు, మనో వర్తి, ప్రామిసరీ నోట్, కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. రాజీ చేసుకునే వారు ప్రతిరోజు ఫ్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహిస్తున్నారు. అని కేసులు రాజీ చేసు కోవడం ద్వారా విలువైన సమయం డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్ కేసులు పరిష్కా రానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. రాజి విశిష్టతను కక్షి దారులకు తెలియజేసి జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీకి ప్రయత్నం చేయాలని, కోర్టు పరిధిలో ఉన్న చింతలపూడి, తడికలపూడి ధర్మాజీగూడెం, టీ నర్సాపురం న్యాయవాదులు పోలీస్ అధికారులు కృషి చేయాలని జడ్జి ఏవి అప్పారావు ఈ సందర్భంగా సూచించారు.



### ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో నేటి నుంచి...

# అడ్మిషన్ల కౌన్సిలింగ్ ప్రక్రియ

**ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్**

**వేంపల్లె జూన్ 18 సూర్య న్యూస్:** ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో యూజీ-2026 అడ్మిషన్ల కౌన్సిలింగ్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ట్రిబుల్ ఐటీ క్యాంపస్ అధికారులు తెలిపారు. శుక్రవారం (జూన్ 19) నుంచి క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. కౌన్సిలింగ్ ప్రక్రియను శుక్రవారం ఉదయం 8 గంటలకు క్యాంపస్ డైరెక్టర్ విజయ్ ప్రకాశ్ ప్రారంభిం చనున్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డైరెక్టర్ విజయ్ ప్రకాష్ వెల్లడించారు. కౌన్సిలింగ్‌కు వచ్చే విద్యార్థులు ప్రధాన గేటు వద్ద సంతకం చేసి టోకెన్ పొందిన అనంతరం క్యాంపస్‌లోకి ప్రవేశించాలని సూచించారు. తెల్లవారుజామున చేరుకునే విద్యార్థులు, తల్లిదండ్రులు కాలకృత్యాలు నిర్వహించుకునేందుకు హాస్టళ్లలో ప్రత్యేక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కౌన్సిలింగ్ విధుల్లో పాల్గొనే అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో డైరెక్టర్ సమావేశమై కార్యక్రమం విజయవంతం అయ్యేలా పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి డా. రవికుమార్, డీన్ అకాడమిక్ రమేష్ కైలాస్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు అవసరమైన అన్ని సంబంధిత పత్రాలతో సమయానికి హాజరుకావాలని అధికారులు సూచించారు.



## జాతీయ టిబి ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం

**కుప్పం టౌన్ జూన్ 18 సూర్య న్యూస్ :** కుప్పంలోని పీఈఎస్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జాతీయ టిబి ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిబి బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ చేపట్టారు. చిత్తూరు జిల్లా టిబి నియంత్రణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఈఎస్ మెడికల్ కాలేజీ మెడిసిన్ విభాగాధిపతి కీలక ప్రసంగం చేశారు. టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల సహకారం అవసరమని, బాధితులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. టిబి వ్యాధిపై అపోహలను వీడి, ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిరంతర చికిత్సతో వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని, సమాజంలోని ప్రతి ఒక్కరూ టిబి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెడిసిన్ విభాగం వైద్యులు, టిబి విభాగ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.





---

### వేంపల్లెలో ఎస్ఐఆర్ ఓటర్ జాబితా

# ఇంటింటి సర్వే

**ఓటర్ల వెరిఫికేషన్‌లో పాల్గొన్న జనసేన నేత డా. దాసరి రవిశంకర్**

**వేంపల్లె జూన్ 18సూర్య న్యూస్:** ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ జాబితా ఇంటింటి సర్వే కార్యక్రమం గురువారం పట్టణంలోని గరుగు వీధిలో నిర్వహించారు. ఈ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో పులివెందుల జనసేన సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్, వైకాపా నాయకులు పద్మా రాజ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక బీఎల్ఓలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి వివరాలను ధృవీకరించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, డూప్లికేట్, మరణించిన వారి పేర్లను తొలగించాలని డా.దాసరి రవిశంకర్ సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందాలంటే ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుకూర్ తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

**- బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి వాల్మీకి అర్జున్**

**హొళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆలూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు,జనరల్ వార్డు పేషంట్లకు బ్రెడ్లు, పండ్లు మరియు వాటర్ బాటిళ్ళను బిసివై పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ వాల్మీకి పంపిణీ చేశారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ బాగుండాలని ఆయన పుట్టిన రోజు శుభ సంధర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బీసీవై పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ ఆధ్వర్యంలో నియోజకవర్గం చుట్టుపక్కల నుంచి వైద్య నిమిత్తం కొరకు ఏరియా హస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలకు,జనరల్ వార్డు పేషంట్లకు,బాలింతలకు బ్రెడ్లు, పండ్లు మరియు వాటర్ బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి డాక్టర్లు శ్రీ కాంత్ మరియు ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# విజయోత్సవ సభకు డ్వాక్రా మహిళలు

**వేంపల్లె జూన్ 18 సూర్య న్యూస్ :** కడపలో జరిగిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై చేపట్టిన విజయోత్సవ సభకు డ్వాక్రా మహిళలు తరలి వెళ్లారు. గురువారం కడపలో రెండేళ్ల ప్రభుత్వంపై కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వెలుగు పథకంలో పని చేస్తున్న అనిమోటర్లు, డ్వాక్రా సంఘాల మహిళలను రెండు ఆర్టీసీ బస్సుల్లో వంద మందిని తరలించారు. అలాగే టిడిపి పార్టీకి చెందిన కార్యకర్తలు దాదాపు 40 వాహనాల్లో భారీగా కడపకు తరలి వెళ్ళారు. ఈ సభను విజయవంతం చేసిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ కూడా మండల కన్వీనర్ రామమునిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.




### కేవీకేలో సేంద్రీయ వ్యవసాయ...

# అవగాహన సదస్సు

**జగ్గయ్యపేట జూన్18 సూర్య న్యూస్:** మండలంలోని గరికపాడు వద్ద ఉన్న డా.కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) లో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సేంద్రీయ వ్యవసాయ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సేంద్రీయ పద్ధతుల ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని అన్నారు.రైతులు సంప్రదాయ వ్యవసాయ విధానాలతో పాటు ఆధునిక సేంద్రీయ సాంకేతికతలను అవలంబించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు.సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతుల ఆదాయం కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిషాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోసాని గురునాథం, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు మల్లికార్జున్, మన్నె శ్రీనివాసరావు, వక్కంతు సుధాకర్,కీసర రాంబాబు, కోవెలమూడి వెంకటేశ్వరరావు, పగడాల శ్రీనివాసరావు, బొమ్మ దేవర శ్రీనివాసరావు, అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కల్లూరి శ్రీవాణి,వజ్రమ్ ,మన్నెమాధవి, వ్యవసాయ శాస్త్రవేత్తలు,కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



---

# విద్యార్థుల ప్రతిభకు అండగా మాజీ అధ్యాపకుడు

**ఎస్కేపీ డిగ్రీ కళాశాలకు రూ.లక్ష ఎండోమెంట్ విరాళం**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు...డా. పి. జనార్ధన శాస్త్రి సేవలు ఆదర్శనీయం**

**గుంతకల్లు జూన్ 18 సూర్య న్యూస్:** విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలనే ఉద్దేశంతో ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఎండోమెంట్ బహుమతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కళాశాలలో మూడు దశాబ్దాల పాటు అధ్యాపకుడిగా సేవలందించిన మాజీ అధ్యాపకులు డా. పి. జనార్ధన శాస్త్రి విద్యార్థుల అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళాన్ని అందజేసి మరోసారి తన విద్యార్థి ప్రేమను చాటుకున్నారు. వాణిజ్య విభాగాధిపతిగా కళాశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన డా. జనార్ధన శాస్త్రి, కళాశాల 'ఏ' గ్రేడ్ సాధనతో పాటు స్వయం ప్రతిపత్తి హోదా పొందడంలో విశేష కృషి చేశారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యార్థుల భవిష్యత్తుపై శ్రద్ధ కనబరిచిన ఆయన, వాణిజ్య విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించేందుకు ఎండోమెంట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూ.లక్ష చెక్కును కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్యకు అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు మాజీ అధ్యాపకుడు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కళాశాల తరపున, విద్యార్థుల తరపున డా. జనార్ధన శాస్త్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జమీలా బీబీ, వాణిజ్య విభాగం ఇంచార్జ్ డా. యు. రాఘవేంద్ర ప్రసాద్, పరీక్షల సమన్వయకర్త డా. ఆర్. నాగరాజు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు కల్పిస్తూ వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసే ఇటువంటి ఎండోమెంట్ కార్యక్రమాలు మరిన్ని చోట్ల అమలు కావాలని పలువురు అభిప్రాయపడ్డారు.



# రస్తా భూమిని ఆక్రమించి విక్రయం..!

**ధోబీ కాలనీలో రహదారి, దేవాలయ స్థలాలపై కబ్జా ఆరోపణలు**

**తర్లుపాడుజూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ధోబీ కాలనీలో ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన రహదారి, దేవాలయం, వాటర్ ట్యాంక్ స్థలాలను అక్రమంగా






ఆక్రమించి విక్రయించిన ఘటనపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూ కబ్జాదారుల అక్రమాల వల్ల కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. కాలనీవాసుల వివరాల ప్రకారం, సుమారు 35 సంవత్సరాల క్రితం రజకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ధోబీ కాలనీని ఏర్పాటు చేసి లేఅవుట్ ద్వారా స్థలాలు కేటాయించింది. కాలనీవాసుల ఉమ్మడి అవసరాల కోసం కేటాయించిన దేవాలయం, వాటర్ ట్యాంక్ స్థలాలను ఓ వ్యక్తి ఆక్రమించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం ఆ స్థలాలను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విక్రయించి లక్షల రూపాయలు సంపాదించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా కాలనీకి చెందిన రహదారి భూమిని కూడా పక్కనే లేఅవుట్ అభివృద్ధి చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో ఉన్న రహదారి వెడల్పు కేవలం 12 అడుగులు మాత్రమేనని, అదే మార్గాన్ని కొత్త లేఅవుట్ వాహనాల రాకపోకలకు ఉపయోగిస్తే తీవ్ర ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వాహనాల రాకపోకలతో ఇప్పటికే ఉన్న రహదారులు కూడా దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ధోబీ కాలనీవాసులు స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతిపత్రం సమర్పించారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని, దేవాలయం, వాటర్ ట్యాంక్, రహదారి స్థలాలను తిరిగి కాలనీ అవసరాల కోసం కేటాయించాలని కోరారు. స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.

## బాలల హక్కుల పరిరక్షణకు....
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కుప్పంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మలతతో మునిరత్నం- రాజులు భేటీ**

**కుప్పం (టౌన్)జూన్ 18సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి. వెంకట పద్మలత కుప్పం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా



స్థానిక ఆర్‌డబీ అతిథి గృహంలో ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ (ఏఎంసీ) అధ్యక్షుడు జి.ఎం. రాజులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో కుప్పం నియోజకవర్గంలోని విద్యా రంగం, బాలల సంక్షేమం, బాలల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి, విద్యార్థుల భద్రత, పోషకాహార కార్యక్రమాల సమర్థ అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మునిరత్నం, రాజులు పేర్కొన్నారు. పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రత, మానసిక వికాసం వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. బాలల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో బాలల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు పరిస్థితులపై కమిషన్ సభ్యురాలు పద్మలత ఆరా తీసినట్లు సమాచారం. పిల్లలకు మెరుగైన అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని ఆమె సూచించినట్లు తెలిసింది. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి అంశాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు.

## వైవియు అధికారుల పై...
# చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి జిల్లా విద్యార్థులకు అన్యాయం చేస్తున్న బిఈడి కళాశాలల యాజమాన్యాలు**

**జిల్లా ఇంచార్జి మంత్రి సవితకు వినతిపత్రం ఇచ్చిన పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అంకన్న**

**కడప జూన్ 18 సూర్య న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో కాగితలకే పరిమితమై, కనీసం బిఈడి కళాశాలల బోర్డు కూడాలేకున్నా అనుమతులు ఇచ్చేందుకు సిద్ధమైన వైవియు విసి



బెల్లంకొండ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అంకన్న ఆధ్వర్యంలో గురువారం కడప ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితను కలిసి బిఈడి కళాశాలలో అక్రమాలల్లో వైవియు అధికారుల పాత్ర పై వివరించారు. వైవియు పరిధిలోని ఏ ఒక్క బిఈడి కళాశాలకకు కూడా విద్యార్థులకు చదువులు చెప్పేందుకు అధ్యాపకులు వుండరు,బిల్డింగ్ ఉండదు. ఎక్కడో ఒకచోట ఒక అటెండర్ ను ఏర్పాటు చేసుకొని బిఈడీ కళాశాలలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్స్ కోసం వైవియు సిడిసి డీన్ రఘుబాబు నేతృత్వంలో జరిగిన తనిఖిల్లో భారీ అవినీతి జరిగిందని, బిల్డింగ్, అధ్యాపకులు, విద్యార్థులు లేకున్నా, అన్ని ఉన్నట్లు రఘు బాబు లక్షల రూపాయలు లంచాలు తీసుకొని తనిఖీలు అనుకూలంగా ఇస్తున్నారన్నారు. ఈ బిఈడి కళాశాలలో అవినీతి అక్రమాలల్లో రఘుబాబు కీలకం అన్నారు. తక్షణమే ఈ ఆర్థిక కుంభకోణం పై విచారణ జరపాలని, రఘు బాబును సిడిసి డీన్ పదవి నుండి తొలగించి , క్రమశిక్షణ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలన్నారు. అదే విధంగా మళ్ళీ బీఈడీ కళాశాలల తనిఖీలు నిర్వహించి, అర్హత గల కళాశాలలను మాత్రమే ఎడ్ సెట్ కౌన్సిలింగ్ కు అనుమతించాలని, మిగతా కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలన్నారు. అక్కడే ఉన్నా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కూడా కలగజేసుకొని బిఈడి కళాశాలల చేస్తున్న మోసాలు, యూనివర్సిటీ అధికారులు అవినీతి వాస్తవమే అని అంగీకరించి యోగి వేమన యూనివర్సిటీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని మంత్రి సవితకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా నగర నాయకులు మహేశ్, దుర్గేష్, ఆరిఫ్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డిపల్లి సచివాలయంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం సహించం..!....అధికారులకు కలెక్టర్ విజయ సునీత హెచ్చరిక**

**తర్లుపాడు జూన్ 18 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ సునీత తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికార యంత్రాంగానికి చురకలు అంటించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబోమని స్పష్టం చేస్తూ, గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయానికి చేరుకున్న కలెక్టర్ రికార్డులు, హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ, పాఠశాలల పనితీరు, వ్యవసాయ రంగ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులు, యువత కలెక్టర్‌ను కలిసి గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పశు వైద్య సేవలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, పశువులకు సకాలంలో టీకాలు, చికిత్సలు అందడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. యానిమల్ హస్బెండ్రీ సిబ్బందికి పలుమార్లు వినతులు అందజేసినా స్పందన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అలాగే తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోందని, జల జీవన్ మిషన్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో అనేక వీధులకు నీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్థులు



ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణ పూర్తిగా గాడితప్పిందని గ్రామస్థులు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వం అందించిన చెత్త ట్రాక్టర్ గ్రామంలో వినియోగంలో లేకుండా సచివాలయం వద్దనే నిలిపివేశారని సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించకుండా శివాలయం సమీపంలో వేసి తగలబెడుతున్నారని ఆరోపించారు. కాలువల పూడికతీత లేకపోవడంతో స్వల్ప వర్షానికే నీరు వీధుల్లో నిలిచిపోతోందని పేర్కొన్నారు. తర్లుపాడు--చెన్నారెడ్డిపల్లి రహదారికి సమీపంలో క్వారీలు ఉండి, ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్థుల ఫిర్యాదులపై స్పందించిన కలెక్టర్ విజయ సునీత ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించకపోవడంపై సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్థులు లేవనెత్తిన ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ, తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారు. అదే సందర్భంగా తర్లుపాడు గ్రామంలోని శివాలయం వద్ద తీవ్ర డ్రైనేజీ సమస్యతో పాటు కోతకు గురై ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు విషయాన్ని స్థానిక పాత్రికేయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ తిరుగు ప్రయాణంలో ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, ప్రమాదాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపీడీఓ జయరాం నాయక్, తహసీల్దార్ శిరీష, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగతో ఆరోగ్యం.. పరిశుభ్రతకు ప్రజల
# సహకారం అవసరం

**పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం: కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలుజూన్ 18 సూర్య న్యూస్:** యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చని కర్నూలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్









స్పెషల్ ఆఫీసర్ డా. ఏ. సిరి అన్నారు. గురువారం కర్నూలు ఎస్ఏపీ క్యాంపు ఆవరణలో నిర్వహించిన ధ్యానాత్మక యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తదితరులు పాల్గొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుప డుతుందని, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు నియంత్రణలో ఉండేందుకు యోగా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. యోగా విన్యాసాలు ప్రదర్శించిన చిన్నారులను అభినందిస్తూ, వారికి శిక్షణ ఇచ్చిన గురువులు, ప్రో త్సహించిన తల్లిదండ్రులను ప్రశంసిం చారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఒత్తిడితో కూడిన జీవనం గడుపుతున్న నేపథ్యంలో యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా యోగా ప్రాముఖ్యత ప్రజలకు మరింతగా చేరువవుతుందని కలెక్టర్ చెప్పారు. నగర పరిశుభ్రత కోసం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను ఆమె కొనియాడారు. విధుల నిర్వహణలో భద్రతా పరికరాలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ రోజూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇల్లు మాత్రమే కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రఘు, ఆయుష్ జిల్లా యోగా నోడల్ అధికారి డా. అమర్నాథ్, ఇతర అధికారులు, యోగా శిక్షకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి
# చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**చింతలపూడి జూన్ 19 సూర్య న్యూస్:** రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కారానికి చలో విజయవాడ ధర్నా చౌక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య పిలుపునిచ్చారు. చింతలపూడి పట్టణంలో స్థానిక



సిపిఐ కార్యాలయంలో సీజన్లో రైతాంగ సమస్యను పరిష్కరించాలని, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా సమావేశం సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ సమగ్ర ఉత్పత్తి విజయానికి 50% అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని ఆయన అన్నారు. ఇటీవల పెరిగిన ఎరువులు, పురుగుమందులు విత్తనాలు, పెట్రోల్, డీజిల్ వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఆర్బిఐ నిబంధనల ప్రకారం ఎలాంటి హామీ లేకుండా కౌలు రైతుల కు రెండు లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు సులభతరంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన అన్నారు. మొదట ఏడాది 2024- 2025 బకాయిలు పదివేల 716,కోట్లు కౌలు రైతులకు రెండు సంవత్సరాల బకాయిలు చెల్లించాల్సిన 3,200 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ప్రస్తుత సీజన్ నుండి ఈ సాయాన్ని 20,వేల నుండి 50, వేల వరకు పెంచాలని, అవి ఒకే విడతగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల పంట రుణాల వడ్డీ రైతు బకాయిలను 600 కోట్లను రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు గత మూడేళ్ల 2023, 24, నుండి 25,26 పంటల బీమా పరిహారం బకాయిలు సుమారు 4,400 కోట్లు వెంటనే చెల్లించి పంటల బీమా పథకాన్ని పునరుద్ధించాలని ఆయన అన్నారు. గత రెండు సం”ల కాలంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు దెబ్బతిని పోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ బకాయిలు 1200 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకొని పోయిన మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ హామీ ప్రకారం ధరల వ్యత్యాశ పథకం కింద ఎకరానికి 21,000 చొప్పున చెల్లించాలని ఆయన అన్నారు. వ్యవసాయ సంక్షోభం వలన అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న సుమారు 200 మంది బాధిత రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి 7, లక్షల చొప్పున 140 కోట్లు తక్షణమే ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు, రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు, రైతు సంఘం నాయకులు జి.సతీష్, తక్కలపాటి ప్రసాద్ రావు ,ఎస్కే కాలేషా, కూచిపూడి నాగేశ్వరరావు, మధు, చంటి, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఉనికికి ప్రైవేట్ పాఠశాలల సవాల్..?

**చిన్నారుల తొలి విద్యా వేదికలను బలోపేతం చేయాలని వర్కర్ల విజ్ఞప్తి**

**గుంతకల్లు జూన్ 18 సూర్య న్యూస్:** తల్లి, శిశు సంక్షేమమే లక్ష్యంగా దశాబ్దాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీ వ్యవస్థ ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల విస్తరణతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని అంగన్వాడీ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాదులు వేసే అంగన్వాడీ కేంద్రాల పక్కనే ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం వల్ల కేంద్రాల ఉనికికే ముప్పు ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని మస్తాన్‌పేట అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్ నాగమణి మాట్లాడుతూ, ఐసీడీఎస్ ప్రారంభమైనప్పటి నుంచి అంగన్వాడీ సిబ్బంది తల్లులు, పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. గర్భిణీ మహిళల నమోదు నుంచి ప్రసవానంతర శిశు సంరక్షణ వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నామని చెప్పారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పాలు, గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని వివరించారు. పిల్లలకు ఆటలు, పాటలు, కథల ద్వారా విద్యాబోధన చేస్తూ వారి మానసిక, శారీరక వికాసానికి తోడ్పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక శిక్షణలు అందించి అంగన్వాడీ సిబ్బందిని చిన్నారుల అభివృద్ధికి





అనుగుణంగా తీర్చిదిద్దిందని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా బోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అయితే ప్రస్తుతం ప్రతి వీధిలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పెరుగుతుండటంతో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య క్రమంగా తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల వరకు అంగన్వాడీల్లో ఉండాల్సిన పిల్లలను రెండున్నర సంవత్సరాలకే ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించడం వల్ల ప్రభుత్వ సేవల ప్రయోజనం పూర్తిగా అందడం లేదన్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి పౌష్టికాహారం, ఆట వస్తువులు, శిక్షణలు అందిస్తున్నప్పటికీ, ప్రచారాల ప్రభావంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్ సుభాషిని మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను సొంత పిల్లల్లా చూసుకుంటూ వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం అక్షరాలు నేర్పించడం మాత్రమే కాకుండా మంచి అలవాట్లు, సామాజిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పౌష్టికాహారం, విద్యా సౌకర్యాల విలువను తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల తొలి విద్యా వేదికలని, వాటిని బలహీనపరిచే పరిస్థితులను అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు నాగమణి, జుల్వ కుమారి, సుంకులమ్మ, సుభాషిని, మేరీ పద్మ, బృందావని, ఆయా కమలాక్షి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలు కేవలం కేంద్రాలు కాదని, పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుకు తొలి మెట్టుగా నిలుస్తాయని, వాటి పరిరక్షణలో ప్రభుత్వం, సమాజం సమాన బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు.

### అత్యవసర సమయంలో 9 నెలల చిన్నారికి
# అరుదైన రక్తకణాల దానం

**సకాలంలో స్పందించిన ఆపద్బాంధవ ట్రస్ట్, రక్తదాత సతీష్‌కు ప్రశంసలు**

**ఉరవకొండ జూన్ 18 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని చికలగురికి గ్రామానికి చెందిన 9 నెలల బాలుడు అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు అతడిని ఉరవకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించిన అనంతరం బాలుడికి అత్యంత అరుదైన ఓ పాజిటివ్ ఎర్ర రక్తకణాలు (ఫ్రెష్ బ్లడ్ సెల్స్) అత్యవసరంగా అవసరమని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు రక్తదాత కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ విషయాన్ని స్థానికులు ఉరవకొండకు చెందిన ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. ట్రస్ట్ సభ్యులు ఉరవకొండకు చెందిన రక్తదాత సతీష్‌ను హుటాహుటిన గుంతకల్లు రక్తనిధికి పంపించి రక్తదానం చేయించి చిన్నారికి అవసరమైన రక్తకణాలు అందేలా చర్యలు చేపట్టారు. సకాలంలో స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు సహకరించిన రక్తదాత సతీష్‌తో పాటు ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులకు బాలుడి కుటుంబ సభ్యులు, చికలగురికి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు కొనియాడారు.



### ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో ప్రభుత్వ ఉర్దూ కళాశాల
# విద్యార్థినికి రాష్ట్రస్థాయి ఘనత

**వేంపల్లె జూన్ 18 సూర్య న్యూస్:** ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఘన విజయం సాధించింది. పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్. నూర్జహాన్ బైపీసి నందు 1000 మార్కులకు గాను 988 మార్కులు సాదించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది . ఈ ఘనతతో కళాశాల ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది. విద్యార్థి సాదించిన ఈ విజయానికి కళాశాల ప్రిన్సిపాల్ రవి, అద్యాపక బృందం అభినందనలు తెలిపారు. క్రమశిక్షణలో కూడిన బోధన, అద్యాపకుల మార్గ దర్శకత్వం విద్యార్థుల కృషి వల్లనే ఈ విజయం సాధ్యమైందని వారు పెర్కొన్నారు. ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను కల్పిస్తున్నదని ప్రిన్సిపాల్ రవి తెలిపారు.



### మందపల్లి శ్రీ నాగేశ్వర స్వామి వారికి
# వెండి పానుపట్టం బహూకరణ

**కోనసీమ/కొత్తపేట జూన్ 18 సూర్య న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థాన సముదాయంలోని ఉపాలయం అయినటువంటి నాగేశ్వర స్వామి వారికి అద్భుతమైన వెండి పానుపట్టం కానుకగా అందింది. మచిలీ పట్నం చెందిన దేవనబోయిన వెంకట నారాయణ , స్వామి వారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో ఈ వెండి పానుపట్టాన్ని బహూకరించారు. సుమారు 2 కేజీల బరువు కలిగిన ఈ వెండి పానుపట్టం విలువ సుమారు రూ. 7,80,000/- (ఏడు లక్షల ఎనభై వేల రూపాయలు) ఉంటుందని ఆలయ సహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు, పాలక మండలి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాత దేవనబోయిన వెంకట నారాయణ కి ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను, స్వామివారి చిత్రపటం అందజేశారు.





# దళితవాడలో సర్ ప్రారంభం

**గన్నవరం జూన్ 18 సూర్య న్యూస్ :** మండలంలో దళితవాడలో సీఎస్ఐ చర్చి సమీపంలో బూత్ నంబర్ 143 పరిధిలో డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎన్యుమరేషన్ సర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వెరిఫికేషన్ ఫార్మ్‌ను పంపిణీ చేశారు. ఓటర్ల వివరాల సరి చూసే ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఇంటిలోని ఓటర్ వివరాలను పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం జనరల్ సెక్రటరీ, సర్ ప్రోగ్రామ్ నియోజకవర్గ అడ్వైజర్ పొలిమేట్ల జయరాజు మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే ఓటర్ జాబితా శుద్ధి ప్రక్రియ విజయవంత మవుతుందని తెలిపారు. క్రిస్టియన్ సెల్ జిల్లా సెక్రటరీ పొలిమేర పేతురు పాల్గొన్నారు.



## డ్రగ్స్ తో యువత జీవితం నాశనం-శ్రీశైలం సీఐ. జీవన్ బాబు

**శ్రీశైలం (దేవస్థానం) జూన్ 18 సూర్య న్యూస్:** యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ తో జీవితాలు నాశనం చేసుకుంటున్నారని శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవన్ బాబు గురువారం అన్నారు. శ్రీశైలం శివాజీ గోపురం వద్ద పలువురు యువతకు డ్రగ్స్ నివారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జీవితంలో నాశనం అవుతాయని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి పౌరులుగా ఎదగాలని యువతకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.వి. సుబ్బారెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 80 కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులు

**మణుగూరు జూన్ 18 సూర్య న్యూస్:** 80 కేజీల నిషేధిత గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు డిఎస్పీ రవీందర్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు పోలీసులు తోగ్గూడెం సమ్మక్క-సారక్క దేవాలయం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. భద్రాచలం నుండి మణుగూరు వైపుకు వస్తున్న ఫార్చ్యూనర్ కారులో కొందరు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సమ్మక్క-సారలమ్మ గుడి వద్ద ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో 1) సురేంద్ర సింగ్ తండ్రి ఖంచంద్, హోసన్న గ్రామం, గుడి గూర్చి మండలం, 2) ధర్మేంద్ర కుమార్ తండ్రి రామచందర్ గ్రామం, నీముకి దామి బామ్లాస్, జూన్ జూన్ జిల్లా, రాజస్థాన్ కు చెందిన అను వారిద్దరూ వాళ్ళ స్నేహితుడు అయినా కపిల్ దేవ్ గంజాయి వ్యాపారం చేస్తాడని తెలిపారు. వీరికి రూ.50 వేలు ఇస్తానని చెప్పి వీరిద్దరిని ఒరిస్సా కలిమెళ్ళకు రమ్మనట్టు చెప్పారన్నారు. వీరిద్దరూ బుధవారం రాత్రి 10 గంటలకు కలిమెళ్ళకి వెళ్ళి ఫార్చునర్ ఆర్.జె 3 యుఏ 4386 నెంబర్ గల కారు డిక్కీ లో గంజాయి ప్యాకెట్లను పెట్టి భద్రాచలం మీదుగా మణుగూరు వైపు వస్తుండగా మణుగూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్లో ఉన్న 80 కేజీల గంజాయి విలువ సుమారు రూ. 40లక్షలు, ఫార్చునర్ కారు స్వాధీనం చేసుకొన్నామన్నారు. గంజాయిని తరలిస్తున్న సురేందర సింగ్, ధర్మేంద్ర కుమార్, కపిల్ దేవ్ లపై కేసు నమోదు చేశామన్నారు. నిషేధిత గంజాయిని పట్టుకున్న మణుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్పీ అభినందించినారు.




### జులై 1 నుండి ఏఎంసిలో ఇ -ట్రాన్స పోర్టు పర్మెంటు విధానంను
# తప్పనిసరిగా అమలు చేయాలి

**ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు**

**గన్నవరం జూన్ 18 సూర్యన్యూస్ :** వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ పరిధిలోని వ్యవసాయ ఉత్పత్తులపై వ్యాపారం చేస్తూ లైసెన్స్ పొందిన వ్యాపారస్తులు అందరూ జులై 1వ తేదీ నుండి ఇ ట్రాన్స్ పోర్ట్ పర్మిట్ విధానం అమలు చేయవలసిందిగా గన్నవరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటి ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు ఆదేశించారు. గురువారం గన్నవరం వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ కార్యాలయంలో గన్నవరంల్, ఉంగుటూరు, విజయవాడ రూరల్,మండలాల వ్యవసాయ ఉత్పత్తుల పై వ్యాపారం చేస్తున్న లైసెన్సు పొందిన వారికి ఇ ట్రాన్స్ పోర్ట్ విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసింహ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు అమలు చేస్తున్న ఎగుమతి పర్మెంటు విధానాలకు ఈ నెల 30 నాటికి రద్దు చేసి ఇ -ట్రాన్స్ పోర్ట్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఈ కార్యాలయంలో నుండి జారీ చేయబడిన ఎగుమతి పర్మెంటు పుస్తకాలు అన్నిటిని ఈనెల 30వ తేదీ లోగా సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు ఏడి నిత్యానందం సెక్రెటరీ ఏ కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.



### భవిత భవనం ప్రారంభోత్సవం చేసిన
# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు జూన్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.3 లక్షల వ్యయంతో పునర్నిర్మించిన భవిత భవనంను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, వారి కుటుంబాలకు మెరుగైన సేవలు అందించేందుకు భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. భవిత భవనం పునర్నిర్మాణం ద్వారా సేవల నాణ్యత పెరగడంతో పాటు లబ్ధిదారులకు మరింత అనుకూల వాతావరణం కల్పించబడు తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ స్వర్ణజ్యోతి, ఐఈఆర్ పి నాగశ్రీ, వీరు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







### దళితుల అసైన్డ్ భూములు...
# స్వాధీనం చేసి అప్పగించాలి

**: భారత హేతువాద సంఘం**

**వరదయ్యపాలెం జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలో దాదాపు 20 సంవత్సరాల క్రితం దళితులకు చెందిన అసైన్డ్ భూములను ఆక్రమించి కల్కి గోల్డెన్ టెంపుల్ నిర్మించారని భారత హేతువాద సంఘం ఆరోపించింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ నోటీసులు జారీ చేయగాకల్కి సంస్థ కోర్టును ఆశ్రయించిందని సంఘం తెలిపింది. అనంతరం రెండు సంవత్సరాల క్రితం హైకోర్టు కల్కి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిందని పేర్కొంది. తరువాత కేసును కూడా ఉపసంహరించుకున్నట్లు వెల్లడించింది. హైకోర్టు తీర్పు అనంతరం బాధిత దళితులు తమ భూములను తిరిగి అప్పగించాలని జిల్లా కలెక్టర్, వరదయ్యపాలెం తహసీల్దార్‌ను పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందజేశారని సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య తెలిపారు. అయితే కలెక్టర్ హామీ ఇచ్చినప్పటికీ, స్థానిక రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ ప్రకటనలు అమలులో కనిపించడం లేదని విమర్శించారు. హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా దళితుల భూములను వారికి అప్పగించకుండా ఆలస్యం చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వరదయ్యపాలెం మండలంలో కల్కి ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్న దళితుల అసైన్డ్ భూములను వెంటనే స్వాధీనం చేసి అసలైన లబ్ధిదారులకు అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని నార్నె వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు.



### ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్లతో...
# టీటీడీ అదనపు ఈవో సమావేశం

**తిరుమల జూన్ 18 సూర్య న్యూస్:** తిరుమలలో అన్నప్రసాదాల తయారీలో నాణ్యమైన పప్పు దినుసులను వినియోగించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన పప్పు మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీకి అవసరమైన పప్పు దినుసుల నాణ్యత, పరిమాణం, సరఫరా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రోజువారీ అన్నప్రసాదాల తయారీలో శనగలు, పొట్టు తీసిన మినుములు, పొట్టుతో కూడిన మినుములు, కందిపప్పు, పెసరపప్పు, వేరుశెనగలు వంటి ఏడు రకాల పప్పు దినుసులను టీటీడీ వినియోగిస్తోందని అదనపు ఈవో తెలిపారు. గత కొన్నేళ్లుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల నుంచి కూడా నాణ్యతతో పాటు అవసరమైన పరిమాణంలో పప్పు దినుసులు సరఫరా చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఆంధ్రప్రదేశ్ పప్పు మిల్లర్ల ప్రతినిధులు, ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులకు మహా యజ్ఞంగా అన్నప్రసాదాలు అందిస్తున్న టీటీడీ సేవలో భాగస్వాములై, నాణ్యమైన పప్పు దినుసులను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పప్పు మిల్లర్ల నుంచి పప్పు దినుసుల కొనుగోలుకు ఉన్న పారదర్శకమైన విధానాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వేర్ హౌసింగ్ డిప్యూటీ ఈవో శ్రీమతి పద్మావతి, జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్‌మెంట్) ఉమాశంకర్, పోటు ఏఈవో మునిరత్నం, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు పప్పు మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అయినవిల్లి మండలంలో దేవాదాయ శాఖ కమిషనర్ పర్యటన

**ఆలయాల అభివృద్ధి పనులపై కమిషనర్ రామచంద్ర మోహన్ సంతృప్తి**

**కోనసీమ/అయినవిల్లి జూన్ 18సూర్య న్యూస్:** దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్ గురువారం అయినవిల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పలు ప్రముఖ ఆలయాలను ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన నిశితంగా పరిశీలించారు.

**ఆలయాల సందర్శన:** కమిషనర్ తన పర్యటనలో భాగంగా అయినవిల్లిలోని ప్రసిద్ధ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆల యాన్ని, మదుపల్లి గ్రామంలోని శ్రీ ముక్తీశ్వర స్వామి, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయాలను, అలాగే అయినవిల్లిలంక గ్రా మంలోని రామాలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకు లు, అధికారులు ఆలయ సహాయక కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

**పుష్కర పనుల సమీక్ష:** అనంతరం, 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆలయాలలో శరవేగంగా జరుగుతున్న పునఃనిర్మాణ పనులను, అన్నప్రసాద భవనం (అన్నపూర్ణ నిలయం) నిర్మాణ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో దేవాదాయ శాఖ ఎస్.ఈ దుర్గేష్, డివై.ఈఈ ఉదయ్, ఉప స్థపతి సతీష్, ఏసీ డీఈఓ వి. సత్యనారాయణ తదితర అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.





సూర్య

శుక్రవారం 19 జూన్, 2026

### మంత్రి అనితపై అమర్నాథ్ వ్యాఖ్యలను ఖండించిన

# తెలుగు మహిళలు

**కుప్పం టౌన్ జూన్ 18 సూర్య న్యూస్ :** రాష్ట్ర హోంశాఖ మంత్రి అనితను ఉద్దేశించి వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై కుప్పం తెలుగు మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు చంద్రకళ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, రెస్కో డైరెక్టర్ అనసూయతో పాటు పలువురు తెలుగు మహిళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనితను ఉద్దేశించి "మేకప్ మహిళ" అంటూ వ్యాఖ్యానించడం మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. మహిళలు అలంకరణ చేసుకోవడం సహజమైన విషయమని, దానిని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం తగదన్నారు. "మీ కుటుంబంలో ఆడవారు లేరా? వారు మేకప్ వేసుకోరా?" అంటూ అమర్నాథ్‌ను ప్రశ్నించారు. మహిళల వ్యక్తిగత విషయాలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఆయన స్థాయికి తగదని విమర్శించారు. అనిత ప్రజా జీవితంలో కష్టపడి ఎదిగిన నాయకురాలని, ఆమెపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను తెలుగు మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని హెచ్చరించారు. సమావేశంలో పలువురు తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### బ్రాహ్మణపల్లె హైస్కూల్లో...

# ప్రతిభావంతుడైన విద్యార్థికి యజ్ఞేశ్ యాదవ్ కు ఘన సత్కారం

**నేటి అత్యుత్తమ విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దిక్సూచులు-హెచ్ఎం మార్తమ్మ**

**పులివెందుల జూన్ 18సూర్య న్యూస్ :** దేశ భవిష్యత్తు పార్లమెంటులో కాదు, పాఠశాల గదుల్లోనే నిర్మితమవుతుందని బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) మార్తమ్మ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని, సుశిక్షి తులైన ఉపాధ్యాయులు వారి ప్రతిభకు సానపెడితే ఏపీజే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు, ఉన్నత సివిల్ సర్వీసెస్ అధికారులు వెలుగులోకి వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందన సభ నిర్వహించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 575 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలవడమే కాకుండా, ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటి కళాశాలలో సీటు సాధించిన 'రామట్లపల్లె' కు చెందిన లోమడ 'యజ్ఞేశ్ యాదవ్' ను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.



**స్ఫూర్తిదాయకం.. యజ్ఞేశ్ యాదవ్ ప్రతిభ:** ఈ సందర్భంగా హెచ్ఎం మార్తమ్మ మాట్లాడుతూ, నేటి ప్రతిభావంతులైన విద్యార్థులే రేపటి దేశ ప్రగతికి దశాదిశా నిర్దేశకులుగా మారుతారన్నారు. అటువంటి అత్యుత్తమ స్థాయి విద్యార్థులను సత్కరించడం ద్వారా మిగతా విద్యార్థులకు కూడా చదువుపై మరింత స్ఫూర్తి,పట్టుదల పెరుగుతాయని తెలిపారు.బ్రాహ్మణపల్లె హైస్కూల్ పేరుప్రఖ్యాతులను మండల వ్యాప్తంగా వినిపింపజేసిన యజ్ఞేశ్ యాదవ్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

**నగదు ప్రోత్సాహకం అందజేత:** కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఐటి సీటు సాధించిన లోమడ యజ్ఞేశ్ యాదవ్‌తో పాటు, అతని మాతృమూర్తిని హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల బయాలజీ ఉపాధ్యాయుడు అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇమ్మానుయేల్ కలిసి విద్యార్థికి నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**హాజరైన ప్రముఖులు:** ఈ అభినందన కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ మార్తమ్మతో పాటు ఉపాధ్యాయులు ప్రకాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగయ్య, రామాంజనేయరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,నాగ రవీంద్రారెడ్డి, రఘునాథ రెడ్డి, ఖేల్ కర్, ఇమ్మానుయేల్, వనిత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శాంతి లేఅవుట్‌లో నూతన

# విద్యుత్ సౌకర్యాల ఏర్పాటు

**కుప్పం టౌన్ జూన్ 18 సూర్య న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ 11వ క్లస్టర్ పరిధిలోని చిన్నకురబపల్లి శాంతి లేఅవుట్‌లో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, రెస్కో డైరెక్టర్ శివ దేవర్ తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ సౌకర్యాల వల్ల స్థానిక ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందడంతో పాటు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగ పడనుంది. ప్రజల సమస్యలను గుర్తించి దశల వారీగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ భాస్కర్, సాయికుమార్, బూత్ ఇంచార్జ్ ఉమశంకర్,రెస్కో సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



### అన్న క్యాంటీన్ల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ...

# కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ బ్యూరో జూన్ 18 సూర్య న్యూస్:** కాకినాడ నగరంలో నిర్వహిస్తున్న ఐదు అన్న క్యాంటీన్ల పనితీరును ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం సంత చెరువు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి నిర్వహణను పరిశీలించారు. ఉదయం అల్పాహారం తీసుకోవడానికి వచ్చిన ప్రజలను పలకరించి, వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సిబ్బంది వ్యవహారశైలి, క్యాంటీన్‌లోని సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారా, ఆహారం సమయానికి అందుతున్నదా అనే అంశాలపై కూడా ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్ని అన్న క్యాంటీన్లలో ప్రతిరోజూ నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. . క్యాంటీన్లలో త్రాగునీటి సదుపాయం



సక్రమంగా ఉందా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను నిరంతరం తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్లను నిర్వహిస్తోందని ఆ లక్ష్యానికి అనుగుణంగా సేవలు అందేలా నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కమిషనర్ వివరించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కరించి సేవలను మరింత మెరుగు పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. కనకారావు, అసిస్టెంట్ ఇంజనీర్ అర్జున్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మొహరం నిర్వహణపై...

# దేవనకొండలో ఉత్కంఠ..!

**రాజీ చర్చల తర్వాతే తుది నిర్ణయమా..?**

**దేవనకొండ జూన్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మొహరం పండుగ నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది. నాలుగు సంవత్సరాల క్రితం మొహరం సందర్భంగా జరిగిన ఘర్షణల నేపథ్యంలో కొంతమందిపై నమోదైన కేసులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో కేసులకు సంబంధించి రాజీ ప్రయత్నాలు సఫలమైతేనే పండుగ నిర్వహణకు ముందుకు వెళ్లాలని గ్రామ పెద్దలు సూచించినట్లు సమాచారం.కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తులు మాత్రం సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోర్టులు, వాయిదాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రాజీకి తాము సిద్ధంగా ఉన్నామని వారు అభిప్రాయపడినట్లు సమాచారం.ఇదిలా ఉండగా మొహరం పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. గ్రామ పెద్దలు, మత పెద్దలు, సంబంధిత వర్గాల మధ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో తుది నిర్ణయం ఏమిటనే దానిపై ఆసక్తి నెలకొంది. సఖ్యతా వాతావరణంలో పండుగ నిర్వహణకు మార్గం సుగమం కావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం చర్చల ఫలితంపై అందరి దృష్టి నెలకొంది.



### అత్యంత వైభవంగా...

# గంగ జాతర వేడుకలు

**నగరి జూన్ 18 సూర్య న్యూస్:** నింద్ర మండలంలోని నెట్టేరి గ్రామపంచాయతీలో గ్రామ దేవత గంగమ్మ జాతర వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది బుధవారం రాత్రి అమ్మవారిని శేషంగా వివిధ పుష్పాలతో అలంకరించి విద్యుత్ దీపాలంకరణలతో పురవీధులలో భారీగా ఊరేగించి నడివీధిలో ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా భక్తులు వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు గురువారం సాయంత్రం అమ్మవారిని గ్రామం చివరిలో నిమజ్జనం చేశారు.



# అమ్మ చదువుతో సమాజానికి వెలుగు

**ప్రతిభకు ప్రోత్సాహం.. పది మంది విద్యార్థులకు నగదు బహుమతులు**

**హనుమాన్ జంక్షన్ జూన్ 18 సూర్య న్యూస్:** విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్ అన్నారు. హనుమాన్ జంక్షన్‌లోని ఆర్‌కే ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 2025--26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యా ర్థులను నగదు బహుమతులు, మెమెం టోలు, మెడల్స్, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు మాట్లాడుతూ విద్యే వ్యక్తి జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రవంతి ట్రస్ట్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వీరమాచినేని సత్య ప్రసాద్ మాట్లాడుతూ విద్య అందరికీ చేరువ కావాలన్న లక్ష్యంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సతీష్, డాక్టర్ వీరమాచినేని స్వరాజ్యం, డాక్టర్ పోలవరపు కళ్యాణ చక్రధర్, డాక్టర్ వీరమాచినేని శ్రవంతి, డాక్టర్ గొర్రెపాటి అశోక్, మారుబోయిన కోటేశ్వరరావు, పంచకర్ల చక్రవర్తి, కొండా రవికుమార్, డి.వి. రమణ, మరియమ్మ, రామ్ బాలా సింగ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా అభినందించారు.






### రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**నగరి జూన్18 సూర్య న్యూస్:**మండలంలోని గుండ్రాజుకుప్పం గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి నెట్బాల్, బేస్‌బాల్‌లో ప్రతిభ కనభరచిన విద్యార్థులను గురువారం ప్రధానోపాధ్యాయులు నీరజారాణి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పదవ తరగతి చదువుచున్న విద్యార్థులు ఆర్.శృతి అండర్ 14 నెట్బాల్ క్రీడకు ఎంపికై వెస్ట్ గోదావరి జిల్లాలోని శృగా వృక్షం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొని ప్రశంశా పత్రాన్ని కైవసం చేసుకుందని, అలాగే ౫బద్రి కుర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బేస్ బాల్ క్రీడలో పాల్గొని ప్రశంస పత్రాన్ని చేజిక్కించుకున్నాడన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో అభినందించారు. ఉత్తమ శిక్షణ అందించిన వ్యాయమ ఉపాధ్యాయుడు తిరుమలరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత, ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలన...నిర్ణీత గడువులో సర్వే, నమోదు ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశం**

**మణుగూరుజూన్ 18 సూర్య న్యూస్ :** భూముల రీ-సర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నక్ష సర్వే కార్యక్రమంలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆర్.ఓ.ఆర్. (రికార్డ్ ఆఫ్ రైట్స్) నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వర్షాకాల సన్నద్ధతలో భాగంగా గోదావరి వరదల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలు, ముంపు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. మణుగూరు మండలం కొమ్ముగూడెం గ్రామంలో మున్సిపల్ సిబ్బంది నిర్వహిస్తున్న ఆర్.ఓ.ఆర్. నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఎంట్రీ నమోదు చేయడానికి పడుతున్న సమయం, నమోదు చేస్తున్న వివరాల స్వరూపం, ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నక్ష సర్వే పైలట్ ప్రాజెక్టు ద్వారా భూ రికార్డుల సమగ్రత, పారదర్శకత పెరగడంతో పాటు ప్రజలకు భూములకు సంబంధించిన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సర్వే, నమోదు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి మణుగూరు మండలం అన్నారం, కమలాపురం గ్రామాల్లో గోదావరి వరదల ప్రభావానికి గురయ్యే కోడిపుంజుల వాగు బ్రిడ్జి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గోదావరి నీటిమట్టం పెరిగిన సమయంలో కోడిపుంజుల వాగు ద్వారా ఎదురు నీరు ప్రవహించడం వల్ల ఏర్పడే ముంపు పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజల తరలింపు ఏర్పాట్లు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఇతర అత్యవసర సదుపాయాల కల్పనపై అధికారులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మణుగూరు సింగరేణి పి కే ఓ సి ఓపెన్ కాస్ట్ గనుల ప్రాంతం నుంచి విడుదలయ్యే నీటి ప్రభావంతో ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. గాంధీనగర్‌లోని ఓపెన్ కాస్ట్ గనుల నుండి నీరు విడుదల చేసే ప్రదేశం నుంచి సుందరయ్య నగర్, కాళీమాత ఆలయ పరిసర ప్రాంతాలు, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీల్లో పూడిక, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, వర్షపు నీరు వేగంగా వెళ్లే విధంగా కాలువలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరదల ప్రభావం అధికంగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వాతావరణ హెచ్చరికలు, నీటిమట్టాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో పల్నాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**నగిరి జూన్ 18 సూర్య న్యూస్:** నింద్ర తప్పులకు తావు లేకుండా రీ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని తాసిల్దార్ ఈశ్వర్ అన్నారు గురువారం మండలంలో ని



అత్తూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న రీసర్వేనుఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనుల పురోగతి భూ రికార్డుల నమోదు విధానం క్షేత్రస్థాయిలో అమలును పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు అనంతరం గ్రామంలోని రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రభాకర్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 24న భోగశ్రీనివాసమూర్తికి

# ప్రత్యేక సహస్ర కలశాభిషేకం

**తిరుమల జూన్ 18 సూర్య న్యూస్:** శ్రీవారి పంచ బేరాలలో ఒకటైన భోగ శ్రీనివాసమూర్తిని తిరుమల శ్రీవారి ఆలయంలో పల్లవరాణి సామవై కొన్ని వందల సంవత్సరాల మునుపు ప్రతిష్ఠించిన రోజును పురస్కరించుకుని ఆలయంలో జూన్ 24వ తేదిన ప్రత్యేక సహస్ర కలశాభిషేకం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు, భోగ శ్రీనివాసమూర్తి, విష్వక్సేనులవారిని వేంచేపు చేస్తారు.శ్రీవారి మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో కౌతుకమూర్తి అయిన మనవాళపెరుమాళ్(భోగ శ్రీనివాసమూర్తి)ను, ఆయన కు అభిముఖంగా విష్వక్సేనులవారిని ఆశీనులు చేస్తారు. తర్వాత శ్రీవారి మూలమూర్తిని భోగ శ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేస్తారు.అనంతరం వేద పండితులు వేద పారాయణం చేయగా, అర్చకస్వాములు ప్రత్యేక సహస్ర కలశాభిషేకాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. కాగా ఆ నాడు శ్రీవారి ఆలయంలోని ఆర్జిత సేవలన్నీ యథావిధిగా నిర్వహించనున్నారు.

# ఘనంగా స్వర్ణాంధ్రప్రదేశ్ రెండేళ్ల విజయోత్సవ సభ

**గాలేరు-నగరి పనులకు రూ.3,000 కోట్లు మంజూరు: ముక్కా రూపానంద రెడ్డి**

**రైల్వేకోడూరు జూన్ 18 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి జిల్లా రైల్వేకోడూరులోని రాజ్ కన్వెన్షన్ హాల్‌లో





నియోజకవర్గ స్థాయి 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' రెండేళ్ల విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి టిడిపి ఇన్‌ఛార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సభలో ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, కోడూరు-చిట్వేలు ప్రధాన రహదారి, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. సుమారు 18 వేల మంది లబ్ధిదారులకు రూ.20 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించి రాష్ట్రంలోనే కోడూరు నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపామని పేర్కొన్నారు. రైతాంగానికి ఎంతో కీలకమైన గాలేరు-నగరి సుజల స్రవంతి కాలువ పనుల కోసం ప్రభుత్వం రూ.3,000 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు మూడు దశల్లో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చేసిన విమర్శలకు రూపానంద రెడ్డి ఘాటుగా స్పందించారు. గతంలో అభివృద్ధి పనులు చేపట్టని వారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. కోడూరు-చిట్వేలు రహదారిని అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు తాము ఎప్పుడైనా సిద్ధమని, ప్రతిపక్షాలు కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్, కళ్లెం రమణారెడ్డి, బొక్క సంచలపతి, వెంకటేశ్వరరాజు, తమ్మెద తిరుపాలు, ఏఎంసీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, రమేష్ బాబు, బీజేపీ నాయకులు చంగల్ రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.

## ఓటర్ల జాబితా సవరణపై...

# అవగాహన కార్యక్రమం

**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**తాడిపత్రి జూన్ 18 సూర్య న్యూస్:** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు




శింగనమల నియోజకవర్గ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, బీఎల్ఏలకు ఓటర్ల జాబితా పరిశీలనపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, పారదర్శకంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. గత ఓటరు జాబితాతో పాటు ప్రస్తుత ఓటరు జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడాలని తెలిపారు.మరణించిన వ్యక్తుల పేర్లు, వివాహం అనంతరం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు,ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని, అర్హులైన ఎవరికీ అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని బూత్ స్థాయి సిబ్బందికి ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ వంటిమడుగు కేశవరెడ్డి, ధర్మారెడ్డి, ఆలం నరసా నాయుడు, దేగల కృష్ణమూర్తి, పుట్లూరు మండల బిఎల్ఎ ఏజెంట్లు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ బ్యూరో జూన్ 18సూర్య న్యూస్ :** కాకినాడ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టరేట్ లో బాలకార్మికులు వ్యవస్థ నిర్మూలనపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కార్మిక, విద్య, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థలు సభ్యులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రాముఖ్యంగా జిల్లాలో బాలకార్మికుల వ్యవస్థను అరికట్టే చర్యల్లో భాగంగా ఇటుక బట్టీలు, క్వారీలు, హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలలో తనిఖీలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే రైల్వే స్టేషన్లు ప్రధాన దేవాలయాల వద్ద బిక్షాటన చేస్తున్న బాలబాలికలపై ప్రత్యేక




నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గత జూన్ 12నుంచి నేటి వరకు చేపట్టిన తనిఖీల వివరాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..సహాయ కార్మిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాల కార్మికులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధి అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. జిల్లాలో 2025వ సంవత్సరంలో 14 ఏళ్ల లోపు వయస్సు గల 9 మంది బాలకార్మికులను మరియు 34 మంది కౌమారదశలో ఉన్న కార్మికులను గుర్తించామని, అలాగే ఈ ఏడాది 2026 జనవరి 1 నుండి జూన్ 17 వరకు 4 మంది బాలకార్మికులను, 5 మంది కౌమారదశ కార్మికులను గుర్తించి వారిని తగిన పునరావాసం కల్పించామని ఆయన తెలిపారు. ఈ నెలాఖరు వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించి పక్కా ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా ఉప కార్మిక కమీషనర్ ఎన్.బుల్లిరాణి, మహిళా యూపీఎస్ బి.అనుష, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి జే.విజయ, చైల్డ్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.కుమారి, కోఆర్డినేటర్ క్రాఫ్ట్ సహాయ కార్మిక అధికార్లు, కాకినాడ-2వ, 3వ పరిధి, పిఠాపురం, రాజోలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు

# భారీ ఏర్పాట్లు..!

**అట్టహాసంగా ర్యాలీ సన్నాహకాలు..మండలాలు వారీగా విడివిడిగా భోజన ఏర్పాట్లు..!**

**మాచర్ల / పల్నాడు జూన్ 18 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను పూర్తి చేసుకుని దిగ్విజయంగా మూడో ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా



నియోజకవర్గ స్థాయి విజయోత్సవ బహిరంగ సభకు గురువారం కూటమి శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. స్థానిక శ్రీనివాస మహల్ సెంటర్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే విజయోత్సవ సభకు వేదికను తీర్చాతున్నారు. భారీగా తరలివచ్చే ప్రజల కోసం ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నీ ఏర్పాట్లను పూర్తి చేశారు. వేదిక వద్ద చిన్నారులు, మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రెండేళ్ల కాలంలో సాధించిన విజయాల ప్రస్థానాన్ని అతిరథ మహారథుల ప్రసంగాల రూపంలో వివరించనున్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వంలో లబ్ది పొందిన లబ్ధిదారులు వారి అభిప్రాయాలను పంచుకోనున్నారు. విజయోత్సవ సభకు ముందుగా పట్టణంలో శ్రేణులు భారీ ర్యాలీ తీసేందుకు అట్టహాసంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్థానిక శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ముఖ్య అతిధుల చేతుల మీదిగా ప్రత్యేక పూజలు అనంతరం, బారీ డీజే మోతలు, చిన్నారుల కోలాట నృత్యాలు, డప్పు కళాకారుల జానపద నృత్యాలు నడుమ భారీ ర్యాలీ పట్టణ పురవీధుల నుంచి సభా వేదిక వద్దకు కదిలి వస్తుంది. బహిరంగ సభా అనంతరం మండాలాలు వారీగా భోజన ఏర్పాట్లు చేశారు.

**విడివిడిగా భోజన ఏర్పాట్లు..!....** కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభకు విచ్చేసే ప్రజలకు, పార్టీల శ్రేణులకు మండలాలు వారీగా విడివిడిగా భోజన ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కారంపూడి,దుర్గి, రెంటచింతల మండలాలు వారకి, మాచర్ల పట్టణ నెహ్రూనగర్ వాసులకు స్థానిక వివిఎన్ గార్డెన్ నందు భోజనాలను సిద్ధం చేస్తున్నారు. అలానే వెల్దుర్తి, మాచర్ల మండలాలు కలిపి మాచర్ల పట్టణం వారికి స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో భోజన ఏర్పాట్లు చేస్తున్నారు.

## సాయి స్ఫూర్తి సీఈవోను పరామర్శించిన శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు

**త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్ష**

**తాళ్లపూడిజూన్ 18 సూర్య న్యూస్:** తాళ్లపూడికి చెందిన సాయి స్ఫూర్తి సంస్థ సీఈవో గూడా విజయరాజు ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకున్న నేపథ్యంలో రాష్ట్ర



శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు గురువారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మోషన్ రాజు, వైద్యులు సూచించిన విధంగా చికిత్స తీసుకుని పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వంబోలు పోసిబాబు, కొమ్మిరెడ్డి నారాయణ, కొయ్యే దుర్గారావు, నామా ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 26వ విడత స్వర్ణామృతప్రాసనం

# మందు పంపిణీ

**ఆలూరు (రూరల్) జూన్ 18 సూర్య న్యూస్:** రూపమైన రోగనిరోధక శక్తిని ప్రసాదించే స్వర్ణామృతప్రాసనం మందును గురువారం ఆదోని ఆవోప వామ్ వాసవి క్లబ్ ఐ ఎఫ్ ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో వికాస తరంగిణి వారి సహకారంతో త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో మందులు పంపిణీ చేసినట్లు ఆదోని అవోపా, వామ్,ఏపీ ఐ ఐఎఫ్ ,ఐ వి ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలకట్టలేని అమూల్యమైన స్వర్ణామృతప్రాసనం మందులు పిల్లలకు రోగనిరోధక శక్తిగా, మేధాశక్తిని ఆయుషులో చర్మ సౌందర్యాన్ని మానసిక ఎదుగుదలను పెంచడానికి ఈ మందు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ అపురూప రోగ నిరోధక స్వర్ణామృతప్రాసన మందును సుమారు 156 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ వామ్ కార్యదర్శులు రఘు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ యాదగిరి వెంకటేశ్వర్లు సభ్యులు కాకుబాళ్ నగేష్, రత్నయ్య, శ్రీనివాస్, వెంకటేష్, బాబు, మంచి కట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.






## పచ్చని చెట్లను నరకవద్దు పర్యావరణాన్ని కాపాడండి

**పామిడి జూన్ 18 సూర్య న్యూస్:** మోహరం పీర్ల పండుగ సందర్భంగా పచ్చని చెట్లను నరక వద్దని పర్యావరణాన్ని కాపాడుకోవాలని పామిడి అటవీశాఖ సెక్షన్ అధికారి ఒక పత్రిక



ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి, డివిజన్ అటవీశాఖ (రేంజర్) అధికారి ఆదేశాల మేరకు పామిడి గుంతకల్ వజ్రకరూర్ మండలాల ప్రజలు మోహరం పీర్ల పండుగ కొద్ది సేపటి ఆనందం కోసం గుండంలోనికి చెట్లను నరికి పర్యావరణ సమతుల్యం అందించే భాగ్యమును నాశనం చేయకండని పామిడి అటవీశాఖ సెక్షన్ అధికారి క్రిముల్లా, బీట్ అధికారి రామచంద్ర పేర్కొన్నారు. కావాలంటే ఎండిన ముద్దులను,కంపచెట్లను గుండంలోనికి వేసుకోండి అని తెలిపారు. చెట్లు ప్రగతికి మెట్లు దేశంలోని మానవ లోకానికి ఆరోగ్యం ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్న పచ్చని చెట్లు వీటివల్ల వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయన్నారు. కొద్దిసేపటి పైశాచిక ఆనందం సంబరాల కోసం పచ్చని చెట్లను నరికి ఎడారి ప్రాంతాలుగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ క్లీన్ స్విప్ కార్యక్రమంలో హరితహారం

**పర్యావరణ పరిరక్షణ, హరిత అభివృద్ధి మరియు పట్టణ సుందరీకరణనే లక్ష్యం ...పురపాలక సంఘ కమిషనర్ డి. వేణుబాబు**









**మాచర్ల /పల్నాడు జూన్ 18సూర్య న్యూస్ :** పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనలు మరియు స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మార్గదర్శకత్వంలో పట్టణ పురపాలక సంఘ కమిషనర్ డి. వేణుబాబు గురువారం స్థానిక కెసిపి ఫ్యాక్టరీ ఆవరణలో “ఆపరేషన్ క్లీన్ స్విప్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెసిపి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ అదేవిధంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు పలువులు పాల్గొన్నారు. ముందుగా కెసిపి ఫ్యాక్టరీ ఆల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిలు మరియు యూనియన్ ప్రతినిధులు, పురపాలక సంఘ సిబ్బంది, స్థానిక సచివాలయ సిబ్బంది సహకారంతో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో పలు పాశుద్ధ్య మరియు “హరితహారం” కార్యక్రమాలు నిర్వహించారు.ఆ హరితహారం కార్యక్రమంలో భాగంగా కెసిపి గెస్ట్ హౌస్ నుండి చెక్కల బ్రిడ్జి వరకు రహదారి పక్కన ఖాళీగా ఉన్న స్థలంలో సుమారు 200 మొక్కలను నాటారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రం మరియు ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గోడలపై పెయింటింగ్ వేయించడం ద్వారా ప్రజలకు ఉపయోగకరం అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, హరిత అభివృద్ధి మరియు పట్టణ సుందరీకరణకు పురపాలక సంఘం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కెసిపి ఫ్యాక్టరీ ఆల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిలు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

శుక్రవారం 19 జూన్, 2026

## శేసన్నగారిపల్లె ఫీడర్‌కు నేడు విద్యుత్ అంతరాయం

**వేముల జూన్ 18 సూర్య న్యూస్:** వేముల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని శేసన్నగారిపల్లె ఫీడర్‌లో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఈ కారణంగా ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లతో పాటు ఇతర వినియోగదారులకు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. రైతులు, విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ శ్రీనివాసులు తెలిపారు.




### SIR సర్వే విజయవంతానికి...

## ఓటర్లు సహకరించాలి

**- ఆత్మకూరు ఆర్డీవో బి. పావని**

**ఆత్మకూరుజూన్ 18 సూర్య న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమం ఆత్మకూరు నియోజకవర్గంలో పారదర్శకంగా కొనసాగుతోందని ఆత్మకూరు ఆర్డీవో బి. పావని తెలిపారు. ఓటరు జాబితాల సమగ్ర సవరణలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి డిక్లరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, ఇది వచ్చే నెల 14వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సేకరించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో ప్రస్తుతం 2,17,309 మంది ఓటర్లు నమోదు అయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 278 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రతి కేంద్రానికి ఒక బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)ను నియమించి మొత్తం 278 మంది బీఎల్‌ఓలతో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బీఎల్‌ఓలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు, తప్పులు సవరించేందుకు ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. సర్వే సమయంలో బీఎల్‌ఓలకు అవసరమైన సమాచారం, పత్రాలు అందించి ఓటర్లు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన అంశమని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని ఆర్డీవో బి. పావని పిలుపునిచ్చారు. ూ×= సర్వేను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆమె తెలిపారు.



## డాక్టర్ రమణారెడ్డిని పరామర్శించిన చిందేపల్లి

**శ్రీకాళహస్తి జూన్ 18 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణారెడ్డిని , వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. వయోభారం వల్ల ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రమణారెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణారెడ్డి త్వరగా కోలుకోవాలని చిందేపల్లి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, వెంకటేష్ రెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.




### ఉమామహేశ్వర ఆలయం జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట

## వైభవంగా ముగిసిన వేడుక

**కావలి జూన్ 18 సూర్య న్యూస్ :** వాసవి మాత ఆలయం వీధి లో ఉన్న ఉమామహేశ్వర ఆలయంలో జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠోపన మహోత్సవం వైభవంగా జరిగింది సోమవారం నుంచి వివిధ పూజలు, యాగాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ వచ్చిన క్రమంలో గురువారం అశేష భక్తజన శివనామ స్మరణ లతో నూతన ధ్వజస్తంభం ను విజయవంతం గా ప్రతిష్టించారు. ఆలయ నిర్వహణ బాధ్యత లను ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న నేరేళ్ల జ్వాల రావు, తన శ్రీమతి అనుసూయమ్మ స్మారకం గా నేరేళ్ల జ్వాల సుబ్రహ్మణ్యం ల, చంద్ర ఆధ్వర్యంలో నేరేళ్ల జ్వాల సుబ్బారావు, మహాలక్ష్మి ,జ్వాల ప్రసాద్ నాగసునీత దంపతుల సౌజన్యంతో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన యాగ శాలలో పలువురు దంపతులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా విశేష పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. నాలుగు రోజులుగా జరిగిన విశేష పూజలు విజయవంతంగా ముగియడం లో సహకరించిన భక్తులకు,ఆలయ కమిటీ సభ్యులకు యువ నేత నేరేళ్ల చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.





## అర్హులకు 'సీఎంఆర్ఎఫ్' చెక్కుల పంపిణీ

**కావలి జూన్ 18 సూర్య న్యూస్:** దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు మరియు టిడిపి యువ నాయకులు మాలేపాటి లోకేష్ చొరవతో గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు పంపిన ప్రతిపాదనలకు గాను ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులకు సంబంధించిన మొత్తం 5 చెక్కులను (రూ. 3,11,437/-) దగదర్తి మండల యువ నాయకులు మాలేపాటి లోకేష్ ఆధ్వర్యంలో ఈరోజు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో ధర్మవరం గ్రామానికి చెందిన కొంచె రాధాకృష్ణారెడ్డికి రూ. 1,51,567/-, ఐతంపాడుకు చెందిన దంపూరు మీనాక్షమ్మకు రూ. 49,901/-, లింగాలపాడుకు చెందిన కిన్నెర బుజ్జమ్మకు రూ. 41,641/-, చెన్నూరుకు చెందిన అనవండి నవీన్ కుమార్‌కు రూ. 38,300/-, మరియు తురిమెర్లకు చెందిన ఆట్ల పద్మకు రూ. 30,028/- చొప్పున ఆర్థిక సహాయం అందింది. ఆపత్కాలంలో తమకు అండగా నిలిచినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మరియు మాలేపాటి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




### చిప్పగిరిలో రైతులకు ఖరీఫ్ పంటలు, ఆధునిక సాగు పద్ధతులపై

# ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

**ఆధునిక సాగు, ప్రకృతి వ్యవసాయం, డ్రోన్ టెక్నాలజీపై రైతులకు అవగాహన...హాజరైన వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు**

**చిప్పగిరి జూన్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ మరియు ఆత్మ (ూబీూ) ఆధ్వర్యంలో "రికగ్నైజ్డ్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ అంశంపై మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ రైతులకు ప్రత్యేక శిక్షణా మరియు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. బి.టీ.టీ కన్వీనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడిఏ చంగల్ రాయుడు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు ఖరీఫ్ సీజన్ పంటల సాగు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై నిపుణులు, అధికారులు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రధాన పంటలైన కంది, మిరప, ప్రత్తి తదితర పంటలలో విత్తన ఎంపిక, విత్తే విధానం, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ మరియు సమగ్ర పంటల సంరక్షణ పద్ధతులపై రైతులకు వివరించారు. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు నిపుణులు సమాధానాలు అందించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ఇందులో భాగంగా డ్రోన్ టెక్నాలజీ, యాంత్రీకరణ పద్ధతులు, పంటల సంరక్షణలో యంత్రాల వినియోగం, ఎరువులు మరియు పురుగుమందుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేందుకు సమగ్ర వ్యవసాయ విధానాలను పాటించాలని నిపుణులు పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు, నేల ఆరోగ్య పరిరక్షణ, నేల పరీక్షల ఆధారంగా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బహుళ పంటల విధానాల ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవచ్చో ఉదాహరణలతో వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలతో పాటు ఏ.పి.ఎఫ్.ఆర్, ఏ.పి.ఏ.ఐ.ఎమ్.ఎస్ యాప్‌ల ప్రాముఖ్యత, పంటల నమోదు ప్రక్రియ, సి.సి.ఆర్.సి కౌలు రైతు కార్డుల ప్రయోజనాలపై అధికా రులు సవివరంగా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలు, అనుబంధ సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో కేవీకే బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ మౌనిక, బి.టి.యం మధుమోహన్, ఏ.ఈ.ఓ రమాదేవి, ఆర్ బి కే సిబ్బంది, ఏపీ.సీ. ఎన్.ఎఫ్ సిబ్బంది మరియు చిప్పగిరి మండలంలోని పలు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులను ప్రోత్సహించేందుకు ఇలాంటి అవగాహన, నిరంతర శిక్షణా కార్యక్రమాలను ముందు మరిన్ని నిర్వహిస్తామని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.





### కోలా ఆనంద్ జన్మదిన సందర్భంగా

## బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**శ్రీకాళహస్తి జూన్ 18 సూర్య న్యూస్:** నియోజకవర్గం బిజెపి సమన్వయకర్త మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు ఈనెల 20న జరగనున్నాయి. ఇందులో భాగంగా ముందస్తుగా శ్రీకాళహస్తి బిజెపి మండల అధ్యక్షుడు బాగిర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించడం జరిగింది. జూన్ 20న రానున్న కోలా ఆనంద్ పుట్టినరోజును పురస్కరించుకుని, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఉచిత పుస్తకాల పంపిణీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, నరేంద్ర, కునాటి నాగరాజు, ధర్మయ్య యాదవ్, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అనాథ బాలలకు అండగా...

## విద్యుత్ శాఖ ఈఈ రవిశంకర్

**చదువుల కోసం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత**

**యాడికి జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన నలుగురు అనాథ బాలల విద్యాభవిష్యత్తుకు అండగా నిలుస్తూ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) వి.ఎం. రవిశంకర్ రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పట్టణానికి చెందిన శివప్రసాద్ హత్యకు గురికావడం, తల్లి హైమావతి జైలుకు వెళ్లడంతో వారి పిల్లలు అనిత, నాగనందిని, వినీత, కంబగిరి రాముడు అనాథలుగా మారారు. ఈ ఘటన గురించి పత్రికల ద్వారా తెలుసుకున్న రవిశంకర్ మానవత్వంతో స్పందించి పిల్లల విద్య అవసరాల కోసం సహాయం చేయాలని నిర్ణయించారు. గురువారం యాడికి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రూ.20 వేల నగదును అందజేసి, ఆ మొత్తాన్ని పిల్లల చదువులకే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. గోపాల్, జిల్లా బాలల రక్షణ సమితి ఔట్రీచ్ వర్కర్ కమలాక్షి, అగాపే ఓల్డ్ ఏజ్ హోమ్ కరస్పాండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొని రవిశంకర్ సేవాభావాన్ని అభినందించారు.



## గాజులపల్లెలో ఫార్మ్ పాండ్‌ను పరిశీలించిన కలెక్టర్

**మహానంది జూన్ 18 సూర్య న్యూస్ :** మండలం లోని గాజులపల్లె గ్రామంలో కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫార్మ్ పాండ్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా గురువారం పరిశీలించారు. గ్రామంలో అమల వుతున్న సహజ సిద్ధ వ్యవసాయ విధానాలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి సాగు పద్ధతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు హుస్సేన్ రెడ్డి తన పొలంలో వీడ్ మ్యాట్స్ వినియోగంతో రోజ్ (గులాబీ) సాగు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మేరిగోల్డ్ (బంతిపూలు) సాగు చేస్తున్న విధానాన్ని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయిల్ పామ్ తోటల్లో సాగు చేస్తున్న అంతర పంటలు, పీఎండీఎస్ విధానంలో చేపడుతున్న వ్యవసాయ పద్ధతులపై అధికారులు, రైతుల నుంచి సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాల్గొన్నారు.



## యల్లమిల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తక్షణ స్పందన**

**గండేపల్లి జూన్ 18: సూర్య న్యూస్:** మండలం లోని యల్లమిల్లి గ్రామంలో గత ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోరు కారణంగా నెలకొన్న తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తక్షణ చర్యలు తీసుకుని పరిష్కారం చూపించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. చెరువుగట్టుపై ఉన్న బోరుకు మోటారు, విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బోరుకు విద్యుత్ కనెక్షన్ కల్పించి, మోటారు పనిచేసేలా చర్యలు చేపట్టేలా ఆదేశించారు. అధికారుల సమన్వయంతో బోరును పునరుద్ధరించడంతో గ్రామంలో తాగునీటి సరఫరా పునఃప్రారంభమైంది. బోరు మళ్లీ పనిచేయడంతో యల్లమిల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి, చీకట్ల నాగరాజు, నీటి సంఘం వైస్ చైర్మన్ బోట్ల బోరయ్యతో పాటు ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బిఎల్ఓలకు అవగాహన కార్యక్రమం

**- తహసీల్దార్ నాగరాజు**

**మహబూబాబాద్ జూన్ 18 సూర్య న్యూస్:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బూత్ స్థాయి ఏజెంట్ బిఎల్వోలకు,బీఎన్ఏ శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని బయ్యారం మండల రైతు వేదికలో గురువారం నిర్వహించినట్లు తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25 నుండి జులై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నమన్నారు. బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారంను పంపిణీ చేస్తారు. ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి ఎన్యూమరేషన్ ఫారంను తీసుకోవాలన్నారు. ఫారంలో మీ పూర్వ ఫోటో,ప్రస్తుత ఫోటో జతచేసి పుట్టినతేది,ఫోన్ నంబరు,మీ తల్లిదండ్రుల,మీ భాగస్వామి యొక్క వివరాలను తెలపలన్నారు. ఓటర్ల జాబితాలో మీ వివరాలను అప్డేట్ చేసుకోని పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని ఓటర్లను తహసీల్దార్ కోరారు. సిబ్బందికి ఎలక్షన్ కమిషన్ సప్లై చేసిన బిఎల్ఓ కిట్స్, వాల్ పోస్టర్లు,పాంప్లెట్స్,ఫ్లెక్సీలు తదితర సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనిస్ రాందాస్,నాగుల మీరా,ఆర్ఐలు,సూపర్వైజర్స్ పాల్గొన్నారు.





## మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి రూ.40 వేల జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయి- సీఐ బి. తిరుపతిరావు**

**జగ్గంపేట జూన్ 18సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ (ఐపీఎస్) ఆదేశాలు, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. తిరుపతిరావు ఆధ్వర్యంలో, ఎస్సై టి. రఘునాథరావు మరియు పోలీసు సిబ్బంది బుధవారం రాత్రి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురిని గుర్తించి కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిని గురువారం పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా గౌరవ మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.40,000 జరిమానా విధించారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు నిందితులను పెద్దాపురం సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ బి. తిరుపతిరావు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.



### గౌడ్ కులానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో

# రిజర్వేషన్లు కల్పించాలి

: ముక్కు రాధాకృష్ణ గౌడ్

**నెల్లూరు జూన్ 18 సూర్య న్యూస్:** గౌడ్ కులస్తులకు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ముక్కు రాధాకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని తిక్కన భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గౌడ్ సామాజిక వర్గానికి చెందిన లక్షలాది కుటుంబాలు ఉన్నప్పటికీ ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి, శాస్త్ర, సాంకేతిక, క్రీడా రంగాల్లో తగిన ప్రాతినిధ్యం లేక వెనుకబడిన పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 60 వేల మందికి పైగా గీత కార్మికులు ఉన్నారని, కల్లు ఆధారిత జీవనోపాధి క్షీణించడంతో వారి కుటుంబాలుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు పెరగడంతో సంప్రదాయ కల్లు వ్యాపారం దెబ్బతిన్నదని, తాటి, ఈత, కొబ్బరి వృక్షాల అభివృద్ధికి ప్రత్యేక ఫామ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సముద్రతీర ప్రాంతాల్లో ఫామ్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును అమలు చేసి తాటి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. తాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆధునిక సాంకేతికతతో శిక్షణ ఇవ్వాలని కోరారు. గీత కార్మికుల భద్రత కోసం మల్టీ ట్రీ క్లైంబర్స్ అందజేయడంతో పాటు ప్రమాద బీమా అమలు చేయాలని, ప్రమాదాల్లో మృతిచెందిన లేదా గాయపడిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజూ గీత కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. గౌడ్ మహిళలు, యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. గీత కార్మికులకు గుర్తింపు కార్డులు, లైసెన్సులు జారీ చేయడంతో పాటు గ్రామాల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసి వాటికి భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో ఎదిగేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని, మద్యం బెల్ట్ షాపుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యేపూరి రమేష్ గౌడ్, గౌడ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దద్దోలు పవన్ తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పీర్ల పండుగ నెపంతో పచ్చని చెట్లు నరకవద్దు

గజ్జెహళ్లిలో అటవీశాఖ అధికారుల అవగాహన

**హొళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** మొహర్రం,పీర్ల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పచ్చని చెట్లను నరకరాదని హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పెద్ద మర్రిచెట్టు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. పీర్ల పండుగకు అగ్నిగుండాల తయారీ కోసం వేప, రావి, మర్రి, జమ్మి, చింత వంటి పచ్చని చెట్లను నరకడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా చెట్లు నరికితే ఏపి వాల్టా చట్టం 2002, ఇండియన్ అటవీ చట్టం 1927 కింద రెండు సంవత్సరాలు జైలు శిక్ష,అలాగే రూ. 10వేల నుండి రూ. 1లక్ష వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పండుగ అవసరాలకు ఎండిపోయిన కంప చెట్లు, యూకలిప్టస్ మొద్దులు, తుమ్మ కొమ్మలను మాత్రమే వాడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక్క చెట్టు విలువ రూ. 33 లక్షలని శాస్త్రవేత్తలు తేల్చారని గుర్తుచేశారు. చెట్లు నరకడం వల్ల వర్షాలు తగ్గి కరువు వస్తుందని, భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు. సి విజయ్ భాస్కర్ రెడ్డి ,సెక్షన్ ఆఫీసర్ సి. సమిఉల్లా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఏ. నాగేష్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### ఈ నెల 25వతేదీన తుంగభద్ర జలాశయం

## కొత్తగేట్ల ప్రారంభోత్సవం

**హొళగుంద/హొస్పేట జూన్ 18 సూర్య న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటకా రాష్ట్రాల జీవ నాడిగా ఉన్న తుంగభద్ర జలాశయం గేట్లకు గొలుసు బిగింపు పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని డ్యాం అధికారులు వెల్లడించారు. ఈ నెల 25వతేదీన గేట్ల ప్రారంభో త్సవాన్ని కర్ణాటకలోని కొప్పళ,తాలూకా,ముని రాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటకతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తు న్నట్లు తెలిపారు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి, మూడు రాష్ట్రాల మంత్రులు వచ్చే అవకాశం ఉంది. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సైతం గేట్ల ప్రారం భోత్సవానికి ఘనంగా ఏర్పాట్లుచేయాలని అధికారులకు సూచించినట్లు డ్యాం అధికారులు తెలిపారు.



### స్పందన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల సేవలను

## సద్వినియోగం చేసుకోండి

స్పందన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా

**ధర్మవరం జూన్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యందు విశేష అనుభవము కలిగిన వైద్య నిపుణుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్పందన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారం లలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎం సందీప్, ప్రతి నెలలో ప్రతి గురువారం యూరాల జస్ట్ డాక్టర్ దుర్గాప్రసాద్, ప్రతినెల రెండవ బుధవారం చీఫ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మాధవ దేశాయ్, ప్రతి నెల మొదటి శనివారం న్యూరాలజిస్ట్ అండ్ స్ట్రోక్ స్పెషలిస్ట్ డాక్టర్ రాబిన్ గుప్తా, ప్రతినెల రెండవ శుక్రవారం సర్జికల్ గ్యాస్ట్రోస్పెషలిస్ట్ సర్జన్ డాక్టర్ జయదీప్ నేత, ప్రతినెలా నాలుగవ గురువారం ఇమ్యునాలజీ అండ్ రుమటాలజీ డాక్టర్ హరీష్ రోగులకు వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఇటువంటి నిపుణులైన డాక్టర్ల వద్దకు వెళ్లాలంటే వివిధ నగరాలకు వెళ్లేవారని, అలాగాకుండా ప్రజల కోరిక మేరకు తమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈ సౌకర్యం కల్పించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో నిష్ణాతులైన వైద్యులచే వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ప్రతిభకు పట్టం కట్టిన శ్రవంతి ట్రస్ట్

### ప్రభుత్వ పాఠశాలల టాప్ విద్యార్థులకు ఘన సన్మానం

**బాపులపాడు జూన్ 18 సూర్య న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో "అందరికీ విద్య -- మనందరి బాధ్యత" అనే నినాదంతో విజయోత్సవ అభినందన సభను ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్య ప్రసాద్, శ్రీదేవి దంపతులు తెలిపారు. కార్యక్రమానికి డి.వి. రమణ అధ్యక్షత వహించగామాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథి దాసరి బాలవర్ధన్ రావు మాట్లాడుతూ విద్యా, సామాజిక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్య ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వంటి మహనీయుల జీవితాలు విద్యార్థులకు ఆదర్శమని అన్నారు. విద్య ద్వారానే వ్యక్తికి గౌరవం, గుర్తింపు లభిస్తాయని పేర్కొంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. యార్లగడ్డ సతీష్, గుడివాడ ఉపాధ్యాయ శాఖాధికారి కొండా రమణ, మండల విద్యాశాఖ అధికారులు రామ్మోహన్ సింగ్, కొమ్మ విజయ్, మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్, మానవతా హనుమాన్ జంక్షన్ అధ్యక్షురాలు గంటా ఇందిరా, అక్కినేని రాఘవేంద్రరావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







### అన్నదాతలకు నాణ్యమైన...

## విత్తనాలు అందించాలి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్

**యాడికి జూన్ 18 సూర్య న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో రైతులను ఆదుకోవాల్సిన రాయితీ విత్తనాలే వారి పాలిట శాపంగా మారాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని సంత మార్కెట్ రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే)లో గురువారం పంపిణీకి సిద్ధంగా ఉంచిన వేరుశనగ విత్తనాలు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. వెంకట రాముడు యాదవ్ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు, స్థానిక రైతులు సంయుక్తంగా ఆర్‌బీకేను సందర్శించి విత్తనాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ.. ఆర్‌బీకేలోని వేరుశనగ విత్తనాలలో ముడతలు పడిన గింజలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇలాంటి నాసిరకం విత్తనాలు విత్తితే పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతారని, పెట్టుబడి కూడా దక్కక అప్పులపాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఇస్తున్న రాయితీని సద్వినియోగం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించి ఈ నాసిరకం విత్తనాల స్టాక్‌ను నిలిపివేయాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నాణ్యతా ప్రమాణాలు కలిగిన వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆదినారాయణ యాదవ్, యాడికి సీపీఐ మండల పట్టణ కార్యదర్శి వేములపాడు కుళాయి రెడ్డి, సీపీఐ నాయకులు ఆంజనేయులు, రైతులు శివశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు

## పూతా శివశంకర్‌కు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యత

**నెల్లూరు జూన్ 18 సూర్య న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు పూతా శివశంకర్ కి పార్టీ అధిష్ఠానం అత్యంత కీలకమైన బాధ్యతలను అప్పగించింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. పూతా శివశంకర్ ని పార్టీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ (కో-ఆర్డినేషన్)గా నియామకం చేస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది... ఈ తాజా నియామకం ద్వారా ఆయనకు రాష్ట్రంలోని కీలకమైన జోన్-4 పరిధిలోని పార్టీ వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు మరియు అన్నమయ్య జిల్లాల పార్టీ క్షేత్రస్థాయి వ్యవహారాలను, స్థానిక రాజకీయ పరిణామాలను వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి ఆయన రీజనల్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, సీనియారిటీని గుర్తించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ బాధ్యతలను అప్పగించారని పార్టీ శ్రేణులు వెల్లడించాయి. ఈ సందర్భంగా పూతా శివశంకర్ కి కమలాపురం నియోజకవర్గంతో పాటు, జోన్-4 పరిధిలోని పలు జిల్లాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు సోషల్ మీడియా ద్వారా, ప్రత్యక్షంగా కలిసి పెద్ద ఎత్తున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## మహిళా నేతలపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

అమర్నాథ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

ప్రజా సమస్యలపై చర్చించాలి :కాశి నవీన్ కుమార్

**రాజమహేంద్రవరం సిటీ జూన్ 18 సూర్య న్యూస్:** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తీవ్రంగా ఖండించారు. మహిళా హోంమంత్రిని ఉద్దేశించి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఒక మహిళా నాయకురాలి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం కేవలం వంగలపూడి అనితను మాత్రమే కాకుండా రాష్ట్రంలోని మహిళా సమాజాన్నంతటినీ అవమానించినట్లేనని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న సమయంలో రాజకీయ విలువలు, సంస్కారాన్ని విస్మరించి వ్యక్తిగత విమర్శలకు దిగినందుకే ప్రజలు వైఎస్సార్‌సీపీని తిరస్కరించారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక మహిళా మంత్రులను లక్ష్యంగా చేసుకుని చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రత కోసం హోంమంత్రి అనిత సమర్థవంతంగా పనిచేస్తుండటాన్ని తట్టుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. గుడివాడ అమర్నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రి వంగలపూడి అనితకు, రాష్ట్ర మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు సంయమనం పాటిస్తూ హుందాగా వ్యవహరించాలని, వ్యక్తిగత విమర్శలను మానుకుని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరపాలని కాశి నవీన్ కుమార్ సూచించారు.



## పారదర్శకంగా ఉపాధి హామీ పనులు


**సీతారామపురం జూన్ 18 సూర్య న్యూస్:** జిల్లా డ్వామా పిడి ఆదేశాల ప్రకారం ఏపీవో శ్యామలాదేవి సూచనలతో మండలంలో ఉపాధి హామీ పనులు పారదర్శకంగా జరిగేలా చేపట్టామని టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ పేర్కొన్నారు. గురువారం సీతారామపురం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలు చేసిన పనికి కొలతలు వేశారు. ఉపాధి హామీ సిబ్బంది నిర్దేశించిన ప్రకారం కులీలు పనులు చేపడితే గరిష్ఠ వేతనం అందుతుందన్నారు. ప్రతి కూలీకి పనులను కల్పించి వేతనాలు సకాలంలో పడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పని ప్రదేశంలో కూలీలకు తప్పనిసరిగా కంటి(ఐరిస్) హాజరు విధానంలో హాజరు వేసే ప్రక్రియ ఉండడంతో అక్రమాలకు తావు లేదన్నారు. పనికి వెళ్లే కూలీలకు మాత్రమే హాజరువేయడం వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త జగదీష్ ఉన్నారు.



## సర్ పై ప్రతి బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం జూన్ 18 సూర్య న్యూస్:** సర్ పై ప్రతిబిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రారంభమైన సర్ ప్రక్రియ పై ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 2002 సంవత్సర ఓటరు జాబితా ప్రామాణికంగా ఈ సర్ ప్రక్రియ జరుగుతున్నది అని, ఇందులో ఉన్న జాబితా ఆధారంగా ఇప్పుడున్న వారి జాబితా వారికి అనుబంధంగా చేర్చటం జరుగుతుందని, ఒకవేళ ఓటరు జాబితా లో ఉన్నవారు ప్రస్తుతం వేరే ప్రాంతాలకు వెళ్ళిపోయినా లేదా మరణించినా వారి వివరాలను సంబంధిత బి ఎల్ ఏ లకు తెలియజేయాలని వారు ఏజెంట్లకు తెలపాలన్నారు. ఏదైనా సమస్యలు ఎదురైతే బి ఎల్ ఏ లను సంప్రదించాలని, ఈ ప్రక్రియ సమయంలో అందరూ అప్రమత్తంగా ఉంటూ నిజమైన ఓటు హక్కును ఎవరూ కోల్పోకుండా చూడాలి అని వారు తెలిపారు.



## బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం -సాకే నరేష్

**అనంతపురం జూన్ 18 సూర్య న్యూస్:** బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా బీసీల సంక్షేమానికి చెప్పుకోదగ్గ చర్యలు చేపట్టలేదని విమ ర్శించారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించ కుండా కేవలం చైర్మన్లు, డైరెక్టర్ల నియామకాలకే పరిమిత మయ్యారని, రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్లు దిష్టిబొమ్మల్లా మారాయని అన్నారు. ఎన్నికల సమయంలో బీసీల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, అనంతరం వారిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఆర్థిక సహాయం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల, ఆదరణ పథకం అమలు, పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు వంటి హామీలలో ఒక్కదానిని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. బీసీలకు ఇచ్చిన హామీల అమలు కోసం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం వెంటనే స్పందించి హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు మధు, సహాయ కార్యదర్శి కదిరిప్ప, మురళి, వెంకటేష్, రామ్మోహన్, లింగమయ్య, శ్రీరాములు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం 19 జూన్, 2026

### ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రింట్ మీడియా కమిటీ చైర్మన్‌గా

# రవికుమార్ నియామకం

**తాళ్లపూడి జూన్ 18 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రింట్ మీడియా కమిటీ చైర్మన్‌గా 'కలం కౌంటర్' దినపత్రిక అధినేత రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు



మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య అధికారిక ప్రకటన విడుదల చేశారు.రవికుమార్ నిబద్ధత, సేవా దృక్పథం, మీడియా రంగంలో ఆయనకున్న అనుభవంపై పూర్తి విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించినట్లు ఇల్లూరు లక్ష్మయ్య తెలిపారు. మహాసభ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూతనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన మహాసభ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, బిల్డింగ్ కమిటీ చైర్మన్ పెనుగొండ సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ ఆశయాలకు అనుగుణంగా ప్రింట్ మీడియా విభాగాన్ని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల సూర్య వెలుగు రిపోర్టర్ మోహనకృష్ణ మాట్లాడుతూ గత అక్టోబర్‌లో తాను ప్రమాదానికి గురైన సమయంలో రవికుమార్‌కు సమాచారం అందించగా, ఆయన స్పందించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య రిపోర్టర్స్ సంఘం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారని తెలిపారు. తనకు అండగా నిలిచిన రవికుమార్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మోహనకృష్ణ పేర్కొన్నారు.

# సానా సతీష్‌బాబుకు శుభాకాంక్షలు

### ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడు చంద్రబాబు :కాశి నవీన్

**రాజమహేంద్రవరం జూన్ 18 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పారిశ్రామికవేత్త సానా సతీష్ బాబు రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా



ఆయనను కలిసి తెలుగుదేశం పార్టీ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న సానా సతీష్‌బాబుకు మరోసారి రాజ్యసభ సభ్యత్వం దక్కడం ఆయన కృషికి లభించిన గుర్తింపని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి అంశాలపై రాజ్యసభ వేదికగా ఆయన మరింత సమర్థవంతంగా తన వాణిని వినిపిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రతిభ, అనుభవం, నిబద్ధత ఉన్న నాయకులను గుర్తించి తగిన అవకాశాలు కల్పించడంలో నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులను ప్రోత్సహించడం ఆయన నాయకత్వ ప్రత్యేకత అని అన్నారు.రాష్ట్రాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో సానా సతీష్‌బాబు అనుభవం దేశ అత్యున్నతసభలో రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా సానా సతీష్‌బాబు మరింత సమర్థవంతంగా ప్రజాసేవ చేసి రాష్ట్రానికి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

### ఎమ్మెల్యే పార్థసారథి






**ఆదోని జూన్ 18 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఉన్న రైతన్నల అభివృద్ధి కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.గురువారం మండల పరిధిలోనిడనాపురం గ్రామంలో ఆయన రైతన్నలతో కలిసి పత్తి విత్తనాలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి రైతన్నలతో కలిసి వృషభాలతో గుంటకతో భూమిని దున్నారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని దానిని ప్రతి ఒక్క రైతు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత ఎలాంటి సమస్య లేదని కావాలనే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వీటిని రైతన్నలు నమ్మకూడదని తెలిపారు. రైతులతో కలిసి ఇలా పొలం పనులు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధాకర్ మరియు రైతన్నలు పాల్గొన్నారు.

# వాడపల్లి వేంకటేశ్వరునికి రికార్డు స్థాయి ఆదాయం

### : 34 రోజుల్లో రూ.2.44 కోట్లు

**కోనసీమ/ఆత్రేయపురం జూన్ 18 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమలగా భక్తుల జేజేలు



అందుకుంటున్న వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో సమకూరింది. గత 34 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను గురువారం ఆలయ అధికారులు భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కించారు. ఇందులో భాగంగా స్వామివారికి నగదు రూపంలోనే కాకుండా భారీగా బంగారం, వెండి విదేశీ కరెన్సీ కూడా లభించాయి. రూ.2.44 కోట్ల నగదు లెక్కింపు.. .ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావుల ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. కమిషనర్ చక్రధర్ వివరాలు వెల్లడించిన వివరాల ప్రకారం.ప్రధాన ఆలయాల హుండీ ఆదాయం: శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.1,77,70,227 నగదు లభించింది. అన్నప్రసాదం హుండీ ఆదాయం: అన్నప్రసాద విరాళాల రూపంలో రూ.66,66,823 సమకూరింది. మొత్తం ఆదాయం: రెండు విభాగాల ద్వారా కలిపి మొత్తంగా రూ.2,44,37,050 ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.





**కిలోన్నర వెండి.. అరకిలో పైగా బంగారం:-** భక్తులు స్వామివారికి నగదుతో పాటు పెద్ద ఎత్తున విలువైన కానుకలను మొక్కుబడిగా చెల్లించుకున్నారు.హుండీలలో 588 గ్రాముల బంగారం, ఒక కిలో 52 గ్రాముల వెండి లభించినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. దీనితో పాటు, స్వామివారి ఖ్యాతి అంతర్జాతీయంగా విస్తరించిందనడానికి నిదర్శనంగా 18 దేశాలకు చెందిన 77 విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభ్యమయ్యాయి. విదేశాల్లో స్థిరపడిన భక్తులు సైతం స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో ఈ కానుకలను సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు.పారదర్శకంగా లెక్కింపు ప్రక్రియఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, ఈఓ గ్రేడ్1. నరేంద్ర కుమార్, ఎం. సత్యనారాయణలతో పాటు ఆలయ అధికారులు, వేదపండితులు, గ్రామస్థులు, శ్రీవారి సేవకులు, పోలీసు సిబ్బంది మరియు కెనరా బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.రోజురోజుకూ భక్తుల ఆదరణ పెరుగుతుండటంతో వాడపల్లి క్షేత్రం దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత ప్రాధాన్యత సంతరించుకుంటోందని ఆలయ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

### ఎన్యూమరేషన్ ఫామ్ నింపే విధానంపై...

# వైసీపీ బూత్ ఏజెంట్లకు అవగాహన సదస్సు

**వరికుంటపాడు జూన్ 18సూర్య న్యూస్:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫామ్‌ను సక్రమంగా నింపే విధానంపై వరికుంటపాడు మండలంలో వైసీపీ బూత్ ఏజెంట్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫామ్‌లో నమోదు చేయాల్సిన వివరాలు, అవసరమైన ధ్రువపత్రాలు, ఇంటింటి సర్వే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చే విధానంపై సమగ్రంగా వివరించారు. మండలంలోని తోటల చెరువుపల్లి, యర్రమరెడ్డిపల్లి, గొల్లపల్లి, నార్త్ కొండయ్యపాలెం, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన బూత్ ఏజెంట్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో ఓటర్ల వివరాల సేకరణను వేగవంతం చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా బూత్ ఏజెంట్లు కృషి చేయాలని





పిలుపునిచ్చారు. నియోజకవర్గ బూత్ అధ్యక్షులు యరగాటి చెంచురెడ్డి, మండల బూత్ అధ్యక్షులు చెన్నరాయుడు మాట్లాడుతూ ఓటు హక్కు పరిరక్షణలో బూత్ ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా వింగ్ ఉపాధ్యక్షులు అంబటి రాజేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మానా మస్తాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బత్తుల నరసింహ, దాసరి ఎర్రబవయ్య, మాల కొండయ్య, నాగేందర్ల రమేష్, అడుసుమల్లి సిసింద్రీ, చిందే భాస్కర్, రావిళ్ల శీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని బూత్ ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్‌లను సక్రమంగా నింపించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**సీతారామపురం జూన్ 18 సూర్య న్యూస్:** బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న దుకాణాల ఎదుట, తోపుడు బండ్ల వద్ద వాహనాలు నిలుపుదల చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు



తప్పవని ఎస్ఐ వెంకట రాజేష్ హెచ్చరించారు. గురువారం బస్టాండ్ కూడలి వద్ద ఉన్న దుకాణాల ఎదుట, తోపుడుబండ్ల వద్ద రోడ్లపై నిలిపిన వాహనదారులను, దుకాణాల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# రోగులకు చేసే సేవ దైవ సేవతో సమానం

### శ్రీ సత్య సాయి సేవ సమితి-2 నిర్వాహకులు

**ధర్మవరం జూన్ 18 సూర్య న్యూస్ :** రోగులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి-2, పి ఆర్ టి సర్కిల్, సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు





తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం ఆరు గంటలకు ఆసుపత్రిలోని రోగులకు పాలు, బ్రెడ్, బిస్కెట్లను వారు నర్సులు ,వైద్యులు చేతులు మీదుగా దాదాపు 150 మందికి పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తి సాయిబాబా సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి దాతగా పెనుకొండలోని వీఆర్వో బాలయ్య నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎవరైనా దాతలు ముందుకు వస్తే అటువంటి వారు సెల్ నెంబర్ 9440781600కు సంప్రదించాలని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి-2 వివాహకులు చేస్తున్న ఈ కార్యక్రమం ఎందరికో స్ఫూర్తినిస్తుందని తెలుపుతూ, ఆసుపత్రి తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటు సారాయి తయారీదారులపై దాడులు.. ఎక్సైజ్ సీఐ చంద్రమణి

**ధర్మవరం జూన్ 18 సూర్య న్యూస్ :** నాటు సారాయి తయారీదారులపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ.చంద్రమణి ఆధ్వర్యంలో ధర్మవరంలో దాడులను నిర్వహించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రసాద్ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ ఓ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,ఈ ఎస్ టి ఎఫ్ బృందం పుట్టపర్తి వారు నాటు సారాయి తయారీ దారులు , అమ్మకం మద్యం దారులపై దాడులు నిర్వహించామని తెలిపారు. బెల్ట్ షాపు ల పై జరిపిన దాడులలో 2 కేసులు నమోదు కాగా అందులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి 21 మద్యం బాటిల్ స్వాదీనం చేసుకోవాడమైనది అని తెలిపారు.అలాగే నాటు సారాయి కేసులో ఒక ఆడ మనిషినిఅరెస్ట్ చేసి 3 లీటర్ల నాటు సారాయిని స్వాదినంచేసుకొని ఆమెను జుడీసియల్ రిమాండ్ కు తరలిశీచడం జరిగింది అది తెలిపారు. ధర్మవరం పట్టణం లో మత్తు పదార్థాలు గురించి అవగాహన కలిగించడం జరిగింది అని తెలిపారు.

### అర్హులకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా

# బిఎల్ఎ లు పనిచేయాలి

### వైకుంఠం జ్యోతి ఆదేశాలతో ఇంటింటి సర్వేలో 40 బూత్ ఇన్చార్జి శాలిఅమానుల్ల

**హోళగుంద జూన్ 18 సూర్య న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును కల్పించడంలో తెలుగుదేశం పార్టీ బిఎల్ఎ లు పకడ్బందీగా పనిచేయాలని పార్టీ ఆదేశాల మేరకు గురువారం ప్లాస్టర్ ఇన్చార్జి వీరేంద్ర, బూత్ కన్వీనర్లు బేల్దారు హుస్సేన్ పీరా, యువ టిడిపి నాయకులు మంజునాథ, 40వ బూత్ ఇంచార్జి శాలిఅమనుల్లా లో ఇంటింటి సర్వేలో చురుకుగా పాల్గొంటున్నారు. ఆ



లూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ మరియు స్థానిక కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ల ఆదేశాలతో గ్రామంలో ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే తో పాటు, ప్రజలకు అవగాహనను కూడా కల్పిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని యువత మహిళలు కొత్త ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకునేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మొహరంను భక్తిశ్రద్ధలతో...

# నిర్వహించుకోండి

**మహానంది జూన్ 18సూర్య న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో మొహరం వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మహానంది ఎస్ఐ రామ్మోహన్



రెడ్డి కోరారు. మండలంలోని బొల్లవరం ఇతర గ్రామాల్లో ఎస్సై గురువారం పర్యటించి ఆయా గ్రామాల ప్రజలకు మొహరం సందర్భంగా పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ఏ ఏ గ్రామాల్లో ఎప్పుడు నుండి మొహరం వేడుకలు ప్రారంభమవుతాయి, ఎప్పుడు ముగుస్తాయి అనేది తమకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. డీజే లు, లౌడ్ స్పీకర్లు, తదితర వాటి వినియోగంపై పరిమితులు ఉన్నాయన సంగతులు నిర్వాహకులు గమనించాల్సి ఉంటుందన్నారు. చట్టాన్ని అతిక్రమించి ఉల్లంఘనలకు పాల్పడిన, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు.

# దివాన్‌చెరువులో జనసేనలోకి చేరికలు

### వైసీపీ నాయకులకు కండువా కప్పిన ఎమ్మెల్యే బలరామకృష్ణ...నియోజకవర్గ అభివృద్ధితో ఆకర్షితులమయ్యాం : చేరిన నేతలు

**తూర్పుగోదావరి /రాజానగరం జూన్ 18 సూర్య న్యూస్:** దివాన్‌చెరువు గ్రామంలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు కోలా పార్థసారధి, యువ నాయకులు మెట్టపెంట వంశీ, అడబాల సురేంద్ర తదితరులు జనసేనలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు తమను ఆకర్షించాయని తెలిపారు. అలాగే రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బలరామకృష్ణ చేస్తున్న కృషి పట్ల విశ్వాసంతో





జనసేనలో చేరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దివాన్‌చెరువు గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని పార్టీ నాయకులు వెల్లడించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com